# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 20, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు


# మంగలిబజార్లో.. మాయా బజార్

బులియన్ వ్యాపారుల అవినీతి బట్టబయలు

ప్రైవేటు వ్యక్తుల రక్తం తాగుతున్నారు

అధిక వడ్డీల కోసం అడ్డదార్లు

దళారీలతో కలిసి దోచుకుంటున్నారు

హాల్‌మార్క్ లైసెన్స్ ఎంతమందికున్నది

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు బ్యాంకుల దందా

అర్హతలేని ఆర్టికల్స్‌కి అత్యధిక రుణమంజూరు

పట్టణమంతా దగాకోర్ వ్యాపారం

బాధితులకు ఇప్పుడు పోలీస్‌లే దిక్కు

## తాకట్టు పేరుతో రూ.10 కోట్లకు పైగా లూటీ

**అశ్వారావుపేట(అశ్వారావుపేట రూరల్ ప్రభాతవార్త :**

అశ్వారావుపేట పట్టణంలో దాదాపు రూ.10 కోట్లకు పైగా విలువైన బంగారం తాకట్టు కుంభకోణం బయటపడి ఆందోళన కలిగిస్తున్నది. మంగలిబాజర్‌కి చెందిన ఓ యువకుడు ఈ భారీ మోసానికి సూత్రధారిగా ఉండగా.,ఇతనికి సహాయకారులుగా మరో 20మందికి పైగా పనిచేసినట్లు ప్రాధమిక సమాచారం. అసలింతకీ ఇందులో ఏం జరిగిందో తెలుసుకుందాం. పట్టణంలో అనేకమంది ప్రైవేటు వ్యక్తులు ఆర్ధిక అవసరాలకోసం తమ బంగారు నగల్ని బ్యాంకులోనో లేదా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్దనో తాకట్టు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురైనప్పుడు..సహజంగా తమ ప్రతిష్ఠకు భంగంగా భావించడం సహజం. అందుకని చాలామంది గౌరవప్రదమైన ఈ కుటుంబాల వారు తమకు బాగా తెలిసినవారెవరితోనైనా వస్తువులను తాకట్టుపెట్టించి పబ్బం గడుపుకుంటారు. ఇదిగో ఇలాటి బలహీనతలనే పెట్టుబడిగా పైన పేర్కొన్న ఆ "మంగలిబజార్ యువకుడు" ఏకంగా రూ.10కోట్లకు పైగా సొమ్ముని నిలువునా దోచేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.







2వ పేజీలో...



సీఎస్‌లో...

# వినాయక నిమజ్జనానికి.. పకడ్బందీ ఏర్పాట్లు

భక్తులకు ఇబ్బందులు లేకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి

నిమజ్జన ఘాట్ల వద్ద భద్రతకు పెద్దపీట

ఆలయ పునర్నిర్మాణ పనుల్లో నాణ్యతకు రాజీ వద్దు : కలెక్టర్ అంకిత్



భద్రాచలం, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త):

భద్రాచలంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం గోదావరి నది తీరంలోని నిమజ్జన ఘాట్లను సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

# సాగర్ కాలువకు రాజకీయ గండి...?

వృధాగాపోతున్న సాగర్ జలాలు..?

రాపల్లె మేజర్ కాలువకు గండి పెట్టిన రైతులు..!

ఊరకుంట చెరువు నిండి అలుగుద్వారా వృధాగా పోతున్న సాగర్ జలాలు...

వరదకు కొట్టుకుపోయిన చేపలు...

ఐదు లక్షల నష్టం వాటిల్లిందని మత్స్య సంఘం లబోదిబో చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు...?



సీఎస్‌లో...

కొణిజర్ల, సెప్టెంబర్ 19: ప్రభాతవార్త

ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు లేక ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు పంటలు వేసే దుస్థితి లేకపోవడం జరిగింది మరో ప్రక్క పశుపక్షాదులకు

# ధంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు



2లో...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు

వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి

దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, సి పి.

ఖమ్మం క్రైం, సెప్టెంబరు 19: (ప్రభాతవార్త)

# "మంగలిబజార్లో మాయాబజార్"

## మొదటి పేజీ తరువాయి..

పట్టణంలోని రెండు ప్రైవేటు బ్యాంకులు.,నలుగురు తాకట్టు వ్యాపారులు ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారులుగా కనిపిస్తున్నారు. ఎవరికైతే తాకట్టు అవసరమో వాళ్ళు ముందుగా ఈ "మంగలిబజార్ దళారీని" ఆశ్రయించడం ఆనవాయితీగా మారింది. వస్తువు యజమానికి ఒక రూ.లక్ష అవసరమైతే.,"మంగలిబజార్" దానికి అదనంగా మరో రూ.రెండు లక్షలకు తాకట్టు పెట్టి.,అసలు యజమానికి రూ.లక్ష ముట్టజెప్పి.,తత్తిమా అదనపు ధనాన్ని సొంతం చేసుకున్నాడు. ఈవిధంగా రూ.కోట్ల టర్నోవర్ జరిగింది. ఓ పాల వ్యాపారి చేతికి రూ.22లక్షలు ఇచ్చి.,అతని నగలకు ఏకంగా రూ.40 లక్షలు కాజేయడం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఈ విధంగా రూ.10కోట్లకు పైగా "మంగలిబజార్" దోచేసినట్లు తెలుస్తున్నది. 300 మందికి పైగా బాధితులు ఈరోజున వీధినపడి గగ్గోలు పెడుతున్నారు. భోరున విలపిస్తున్నారు. నమ్మకస్తుడని ఖరీదైన బంగారు నగల్ని అతని చేతికిస్తే నిలువునా ముంచేశాడని రోధిస్తున్నారు. ఈ ఎపిసోడ్‌లో చాలా కోణాలను స్పృశిస్తే తప్ప అన్ని విషయాలూ బోధపడవు. ముందుగా ఇక్కడి కొందరు గోల్డ్‌షాపు యజమానుల దాష్టీకాన్ని ప్రధానంగా ప్రస్తావించాలి.

**ఐటీకి చిక్కకుండా బంగారం వ్యాపారుల దోపిడీ**

ఈ కుంభకోణంలో పట్టణంలోని కొందరు బంగారం వ్యాపారుల అవినీతి బట్టబయలవుతున్నది. ప్రైవేటు వ్యక్తుల నుంచి రూ.2 వడ్డీకి తాకట్టు పెట్టుకున్న బంగారు వస్తువుల్ని తిరిగి వీళ్ళు ప్రైవేటు బ్యాంకుల్లో తిరిగి తాకట్టు పెట్టడం చాలాకాలంగా ఉన్నదే. ఇక్కడ తక్కువ వడ్డీకే రుణం లభిస్తే.,దీన్ని టర్నోవర్ చేసుకుంటారు. ఇందులో పెద్ద తప్పేమీ లేనప్పటికీ.,తాజా ఉదంతంతో వీళ్ల గుట్టుకూడా రట్టయింది. ఈ తాకట్టు వ్యాపారులు కూడా జనాల వస్తువులని తమ పేర్లతో తిరిగి తాకట్టుపెట్టుకోడానికి భయపడ్డారు. ఎందుకంటే రూ.కోట్ల విలువైన బ్యాంకు రుణాల డబ్బు ఎలాగూ తమ బ్యాంకు అక్కౌంట్లకే జమ అవుతుంది కనుక.,ఆదాయప్పన్ను ఆధికార్లకు దొరికిపోతారు. ఇంత పెద్దమొత్తంలోని బంగారం మీకు ఎక్కడిదని ప్రశ్నిస్తే వీళ్ళ సంగతి అంతే. అందుకని నేరుగా వీరుకూడా బ్యాంకుల్లో వీళ్ళపేర్లతో తాకట్టు పెట్టకుండా.,ప్రజల వస్తువుల్ని అదే "మంగలిబజార్" చేత తాకట్టుపెట్టించి వ్యవహారాన్ని నడిపించారు. ఈ వ్యాపారులు ఎంత డబ్బున్న వాళ్ళయినా.,ఎంత తెలివిగలవారయినా వీళ్ళకి కూడా ఆ "ఆ మాయాబజారే" దిక్కయింది. ఇలాటి పరిస్థితుల్ని ఆసరాగా చేసుకుని ఆ యువకుడు ఇన్నికోట్ల ఖరీదైన బంగారాన్ని తనకిష్టంవచ్చిన రీతిలో ఇష్టంవచ్చిన చోట్ల ఇష్టంవచ్చిన రుణాలకు విచ్చలవిడిగా తాకట్టు పెట్టేసి.,ఇలా కోట్లు మింగేశాడు. ఐతే ఇందులో భద్రాచలం రోడ్‌లోని ఇద్దరు తాకట్టు వ్యాపారులు కూడా భారీ మొత్తంలో బంగారాన్ని తాకట్టుపెట్టుకున్నట్లు తెలుస్తున్నది.

**బంగారం వ్యాపారులు బయటపడ్డారా**

ఇదిలా ఉంటే పట్టణంలోని బంగారు వ్యాపారులు మాత్రం ఆ "మంగలిబజార్" పై అన్నిరకాల వత్తిడి తెచ్చి..తామిచ్చిన బంగారం ఎక్కడ ఎంతకి తాకట్టు పెట్టాలో చెప్పాలని శనివారం రాత్రి తీవ్ర వత్తిడి చేయడంతో.,కొంత సమాచారాన్ని వాళ్ళకి చెప్పగా.,సొంత డబ్బుతో విడిపించుకున్నట్లు తెలిసింది. ఎందుకంటే ఇది ప్రైవేటు వ్యక్తుల నుంచి తాకట్టుపెట్టుకున్నది కాబట్టి రేపు వాళ్ళొచ్చి అడిగితే వీళ్ళపని గోవిందా. ఐతే ఇందులో ఇంకా చాలా వివరాలు బయటికి రావాల్సినది ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా ఈ వ్యాపారుల్లో చాలామందికి అసలు "హాల్‌మార్క్ లైసెన్స్" లేనేలేదు. దీని ద్వారా ఈ వ్యాపారులు ఏవిధంగా అక్రమాలకు పాల్పడుతున్నారు.,ప్రజలకు ఎలా నష్టం అనేదాన్ని రేపటినుంచీ వివరంగా అందిస్తాం. సరే దీన్నలా పక్కన పెడితే.,ఆ "మాయా బజార్" తాకట్టు పెట్టిన రూ.కోట్ల బంగారు వస్తువుల వివరాలన్నీ సంపూర్ణంగా బయటపడలేదు. కొందరికి దొంగ రశీదులూ తయారు చేసి ఇచ్చారు. జంగారెడ్డిగూడెం రోడ్‌లోని ఓ ప్రైవేటు బ్యాంకు వారయితే., బాధితుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అసలు మీరెవరో మాకు తెలియదు మీరు ఎవరికైతే వస్తువులు ఇచ్చారో వారిని అడగండి అంటూ అవమానిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఇది నిజమే మరి. వీళ్ళు నేరుగా తాకట్టుపెట్టనప్పుడు బ్యాంకు వాళ్ళు ఎలా సమాధానం చెబుతారు. ఐతే ఒకే వ్యక్తి ఇన్నికోట్ల విలువైన బంగారు వస్తువులను తాకట్టుపెడుతున్నప్పుడు అసలు వారి ఆర్ధిక స్థోమత ఏమిటి.,ఇదంతా వీడికి ఎలా వచ్చిందని ఆరాతీయాల్సిన కనీస బాధ్యత బ్యాంకుకు లేదా. ఏదైనా అంటే "మైక్రో ఫైనాన్స్" అంటారు. మైక్రో ఫైనాన్స్ అయితే ఆర్ధిక అక్రమాలకు ఊతం పలకమని రూల్ ఉందా అనేది వాళ్ళే చెప్పాలి. ఇందులో చాలా విషయాలున్నాయి. ఇప్పుడు అశ్వారావుపేట పోలీస్‌ల మీద చాలా బాధ్యత పడింది. వాళ్ళు లోతుగా విచారిస్తే తప్ప బాధితులకు న్యాయం జరగదు. ఈస్థితిలో ఈ జనానికి పోలీస్‌లే దిక్కు.

# ప్రభుత్వ పశువైద్యశాలను కామేపల్లి లోనే కొనసాగించాలి

**రైతులు ఆందోళన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

కామేపల్లి మండల ప్రభుత్వ పశు వైద్యశాలను మండల కేంద్రం లోనే కొనసాగించాలని శనివారం ఆ వైద్యశాల ఎదుట రైతులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మండలవాసులు ఆందోళన నిర్వహించారు.శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న పశువైద్యశాల భవనం సత్వరమే తొలగించి ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేసి నిర్మించి ఇక్కట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించారు.భవనం శిథి లావస్థకు చేరిందని ఈ నేపథ్యంలో వేరే గ్రామానికి వైద్యశాలను తరలించవద్దని కోరారు.నూ తన భవనం మంజూరు అయ్యేంతవరకు వైద్య శాలను ఇక్కడే కొనసాగించాలని,అవసరమైతే అద్దె భవనం తీసుకోవాలని కోరారు.లేని ఎడల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు.రైతులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి హుటా హుటిన ఇక్కడ కి చేరుకొని రైతులు, ప్రజా ప్రతినిధులు, మండలవాసులు, గ్రామస్తులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు.యధాతథంగా మండల కేంద్రం లోనే వైద్యశాలను కొనసాగించా లని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్లతో ఫోన్లో మాట్లాడి అట్టి సమస్యను పరిష్కరించారు.ప్రభుత్వ పరంగా నూత నపశువైద్యశాల భవనమును మంజూరు చేసేందు కు కృషి చేయడం జరుగుతుందన్నారు.రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి భరోసా, అధికారుల హామీలతో రైతులు తమ ఆందోళనను విరమించారు.మండల కేంద్రం లోనే యధాతథంగా వైద్యశాలను కొనసాగించనుండడంతో రైతులు, పశువుల పెంపకం దారులు ఊపిరి పీల్చుకున్నారు.సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు వారు గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు**

**వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి**

**దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, సి పి.**





**ఖమ్మం క్రైం, సెప్టెంబరు 19: (ప్రభాతవార్త)**

గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారు లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దంసలాపురం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వినాయక నిమజ్జనం పురస్కరించుకొని కావాలసిన సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ ఉత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువులో నీటిమట్టం ఉన్నందున బారికేడింగ్, గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు, రక్షణ పరికరాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, పోలీసులతో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి నిమజ్జనాలకు తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రవేశ – నిష్క్రమణ మార్గాలను ముందుగానే సిద్ధం చేసి, అత్యవసర వాహనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలకు ఇబ్బం దులు లేకుండా నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందు కోసం ప్రత్యేక రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షి తంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటి పారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ షాక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. షార్ట్ సర్క్యూట్‌కు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావర ణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము కాటు మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లు, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్‌లను అందుబాటులో ఉంచాలని అన్నారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్టు కొమ్మలను ముందుగానే తొలగించాలని అన్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని, స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి విధుల షిఫ్ట్ వివరాలను తెలియజేయాలని అన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌ను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని శాఖలు, ఉత్సవ కమిటీలు సమన్వయంతో పనిచేసి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి



**కల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పాత ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన నల్లగట్ల జమాయమ్మ (50) శనివారం పంట పొలంలో తీస్తూ ఉండగా అకస్మాత్తుగా పిడుగు పడటంతో కుప్పకూలిపోయింది ఆమెను ప్రభుత్వాసుపత్రికి తీసుకొస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు బంధువులు తెలిపారు. కొంచెం దూరంలో ఉన్న భర్త కండ్ల ముందే భార్య కుప్పకూలి పోవడంతో భర్త లబోదిబోమంటూ ఇరువురికి సమాచారం అందించారు. దీంతో సమీపంలో ఉన్నవారు అందరూ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించింది. ఆమెకు భర్త లాజరు ఇద్దరు పిల్లలు ఉన్నారు .దీంతో దళిత కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. భౌతిక దేహమును కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భర్త లాజరు ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దళితవాడలో కల్మషం లేకుండా అందరితో సమన్వయంతో తిరుగుతున్న మహిళ అకస్మాత్తుగా మన మధ్య నుండి లేకపోవడం వలన బంధువులు తోబుట్టువులు మిత్రులు గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి. గ్రామస్తులు ప్రముఖులు ప్రజాప్రతినిధులు పాలకవర్గం భౌతిక దేహమును సందర్శించి నివాళులర్పించి సంతాపాన్ని సానుభూతిని తెలిపి ఓదార్చునిచ్చారు.

# ఏ ఆర్ ఆర్ ఐ సతీష్ కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

**కారేపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**





సింగరేణి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ శాంతినగర్ గ్రామానికి చెందిన ఏ ఆర్ ఆర్ ఐ సతీష్ నిజామాబాదులో విధులు నిర్వహిస్తున్న క్రమంలో తన రైఫిల్ను శుభ్రపరుస్తున్న క్రమంలో మిస్ఫైర్ మృతి చెందగా శనివారం శాంతి నగరం గ్రామంలో అధికారుల అంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు సింగరేణి మండల పరిధిలోని శాంతి నగరం గ్రామానికి చెందిన హనుమకొండ సతీష్ (40) ఏఆర్ ఆర్ ఐ గా నిజాంబాద్ లో విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం విధి నిర్వహణలో భాగంగా తన రైఫిల్ను శుభ్రపరిచే క్రమంలో మిస్ ఫైర్ అయి సతీష్ కి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం తన స్వగ్రామమైన సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలోని శాంతి నగరం గ్రామంలో దహన సంస్కారాలు అధికార లాంచనాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏ ఆర్ ఏ సి పి బి. కృష్ణ, ఏ ఆర్ ఆర్ ఐ అడ్మిన్ డి. హరికుమార్ ఆర్ఐలు ఆర్ఎస్ఐలు తదితరులు దహన సంస్కారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపి,ఆర్ ఐ ల చేతు మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయల చెక్కును ఖర్చుల నిమిత్తం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేష్ విధి నిర్వహణలో నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తాడు, అతని సేవలను మా డిపార్ట్మెంట్ ఎప్పటికీ మర్చిపోదు. ప్రభుత్వం తరఫున రావాల్సిన లావాదేవీలను త్వరగా పూర్తి చేసి ఆయన కుటుంబ సభ్యులకు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు హనుమకొండ వెంకటేశ్వర్లు, తాటిపాముల సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది, గుడిపూడి తిరుమలరావు పెద్ద బోయిన ఉమాశంకర్,అడపా పుల్లారావు, హనుమకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు. మృతునికి భార్య కళ్యాణి, కూతురు చర్వక (14), కుమారుడు ప్రహన్ చౌర్య (11) కలరు.

# తల్లాడ లో మహిళా మార్ట్ పరిశీలన

**తల్లాడ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

ఏక్ పేడ్ మాకే నామ్ అమ్మ పేరిట ఓ మొక్క పాఠశాలలో నాటాలని ప్రధాని మోడీ పిలుపుమేరకు తల్లాడ మండలంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రవాసంగా జరిగింది పినపాకలో కార్యక్రమాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ మొక్క నాటి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరు తల్లిపై ఉన్న మమకారంతో ఓ మొక్కను నాటి సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తద్వారా భావితరాలకు మొక్కలు దోహదపడతాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు ఎంఈఓ ఎన్ దామోదర ప్రసాద్ ఏపీఓ కోటయ్య ఈసీ అరుంధతి షేక్ నజీర్ పాలిస్తా అధికారులు పాల్గొన్నారు తల్లాడలో మహిళా మార్టును తనిఖీ చేసిన శ్రీజ తల్లాడ లోని అటవీ శాఖ కార్యాలయం లో నిర్మాణంలో ఉన్న నిర్మాణంలో ఉన్న మహిళా మార్ట్ పనులను అదరపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



తనిఖీ చేశారు మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల తోపాటు అటవీశాఖ ద్వారా ఉత్పత్తి వస్తువులను మార్కెటింగ్ ద్వారా విక్రయాలు జరిపి మహిళా సంఘాలు బలోపేతం అయ్యేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ఆమె వెంట ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు పాల్గొన్నారు

## మాజీ ఎంపిటిసి కి దయానంద్ నివాళులు



**తల్లాడ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

నూతనకల్ మాజీ ఎంపీటీసీ కృష్ణ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ దయానంద్ నివాళులర్పించారు కృష్ణ మరణం పార్టీ వాపోయారు సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి గణేష్ రవి తాళ్ల జోసెఫ్ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

## గోదావరి తీరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పూర్తి మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త,, సెప్టెంబర్ 19:**



గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో మణుగూరు మండలంలోని కొండాయిగూడెం గోదావరి తీరంలో నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు డీఎస్పీ రవీంద్రా రెడ్డి తెలిపారు. ఆయన శనివారం నిమజ్జన ప్రాంతాన్ని సీఐ నాగబాబుతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా స్థానిక పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సీ ఐ పాటి నాగబాబు, ఎస్ ఐ లు నాగేష్ కుమార్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.




## వేధింపుల కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

**తమిళనాడు నుంచి పాండిచ్చేరిలో అదుపులోకి.**

**. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు**

**ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:**

ముదిగొండ మండల కేంద్రానికి చెందిన మట్టెల వినయ్ ఆత్మహత్యకు కారణమైనట్లు నమోదైన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. గతవారం 11వ తేదీన నూకల నాగేశ్వర్‌రావు, షేక్ అజీజ్ వేధింపులు భరించలేక మట్టెల వినయ్ ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసులో నిందితులుగా ఉన్న నూకల నాగేశ్వర్‌రావు, షేక్ అజీజ్‌లు పోలీసులకు చిక్కకుండా తమిళనాడుకు పారిపోయారు. దీంతో ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళి రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిందితుల కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితులను పాండిచ్చేరిలో అదుపులోకి తీసుకున్నారు.అనంతరం నిందితులను ముదిగొండకు తీసుకువచ్చి, శనివారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ ఖాలిక్, హెచ్‌సీ వెంకన్న, పోలీస్ కానిస్టేబుళ్లు లక్ష్మణ్, కిషోర్‌లను ఏసీపీ తిరుపతిరెడ్డి అభినందించారు.

## మణుగూరులో లడ్డూ, కలశం వేలం...!



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:**

మణుగూరు ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీహరి స్టూడియో వద్ద నిర్వహించిన 9వ వినాయక ఉత్సవాల్లో భాగంగా శనివారం ఐదు రోజుల పూజలు నిర్వహించి అనంతరం శ నిర్వహించిన పవిత్ర కలశం, లడ్డూ వేలంపాటలు నిర్వహించారు. స్వామివారి పవిత్ర కలశాన్ని క్రియేటివ్ కంప్యూటర్స్ అధినేత చిర్రా శ్రీనివాస్ గౌడ్ దక్కించుకోగా, పవిత్ర లడ్డూను భవ్య మొబైల్ అండ్ కంప్యూటర్స్ అధినేత తేజావత్ సురేష్ వేలంలో సొంతం చేసుకున్నారు. విజేతలను అసోసియేషన్ సభ్యులు, స్థానికులు అభినందించారు. భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక కోలాహలం మధ్య గణనాథుని ఘన ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం భక్తులు, దాతలు, కమిటీ సభ్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో17 మందిపై కేసు నమోదు..

**.చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 19**

భూ వివాదంలో 17 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి నరేష్ పేర్కొన్నారు చింతకాని గ్రామానికి చెందిన నారపోగు వెంకట రావమ్మ కు సంబంధించిన భూమిలో వరి పంట వేసుకొని సాగు చేసుకుంటూ ఉండగా ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు శనివారం వారి పొలంలోకి ప్రవేశించి పొలాన్ని దున్ని పాడు చేయడం జరిగిందన్నారు దీంతో సుమారు 95 వేల రూపాయల వరకు నష్టం కలిగించారని.. అంతేకాకుండా అడ్డు వస్తే మందు తాగుతామని మందు డబ్బాలు చూపించి బెదిరించారని బాధితురాలు వెంకట రావమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 17 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు

## బండారును కలిసిన భట్టు

**కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయను భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజర్ కమిటీ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు వారి స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.



# మెగా జాబ్‌మేళాలో సత్తా చాటిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 19, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోదాడలో నిర్వహించిన మెగా జాబ్‌మేళ 2026లో భాగంగా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 73 ఉద్యోగాలను సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ ఉద్యోగ మేళలో 340 పైచిలుకు కంపెనీలు పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి తమ విద్యార్థులు వివిధ హోదాలలో ఉద్యోగాలు సాధించి జిల్లా ప్రతిష్టను పెంచారని కృష్ణ అభిప్రాయపడ్డారు. గూగుల్, విప్రో, ఫాక్స్‌ఖాన్, ఐసిఐసిఐ బ్యాంక్, కోటక్ మహేంద్రబ్యాంక్‌లతో పాటు ఐటి, ఫార్మా, కన్స్ట్రక్షన్ వంటి వివిధ రంగాలకు చెందిన వందలాది కంపెనీలు ఉద్యోగ మేళాలో పాల్గొనగా తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం కేవలం తమ కళాశాలకే కాకుండా ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా నిలిచారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. తెలంగాణా రాష్ట్రప్రభుత్వంతో పాటు తెలంగాణా రైజింగ్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణా (డి.ఈ.ఈ.టి), టాస్క్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (యస్.సి.సి.యల్)



సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళా 2026 కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాదరావు, ఇరిగేషన్ శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎం.ఎల్.ఏ. పద్మావతి రెడ్డి పాల్గొని ఎంపికైన విద్యార్థులకు స్వయంగా నియామక పత్రాలను అందించినట్లు కళాశాల వైస్!!చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. మెగా జాబ్‌మేళా 2026కు తమ కళాశాలకు చెందిన చివరి సంవత్సరం సి.యస్.ఈ., ఈ.సి.ఈ, ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా తమ కళాశాలలో అందించిన నిరంతర ట్రైనింగ్స్ ఉపయోగపడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. డాక్టర్ యన్. సవిత, డాక్టర్ జి. ప్రభాకర్, కె. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సర్వ జన ఆసుపత్రిలో అందుబాటులో మానసిక వైద్య సేవలు

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక పర్యవేక్షణలో మెరుగైన సేవలు**

**వ్యసన విముక్తి చికిత్సలతో బాధిత కుటుంబీకుల్లో ఆనందం**

**వైద్య సేవలతో పాటు అవగాహన కార్యక్రమాలు**




ఖమ్మం వైద్య విభాగం,సెప్టెంబర్19(ప్రభాత వార్త )

ఖమ్మం జిల్లా సర్వ జన ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా మెరుగైన వైద్యంతో పాటు మానసిక వైద్య విభాగం బాధితులకు విశిష్ట వైద్య సేవలు అందిస్తూ వారికి నూతన జీవితాన్ని అందిస్తోంది. సాధారణ మానసిక సమస్యల మొదలుకొని, వ్యసన విముక్తి, చట్టపరమైన సంరక్షణ దాకా ఎన్నో విభాగాలలో ప్రత్యేక శ్రద్ధతో ప్రజలకు ఉచితంగా సేవలు అందిస్తుంది. సాధారణ మానసిక వైద్య సేవల విభాగంలో సాధారణ మానసిక వైద్య చికిత్సలతో పాటు మాతాశిశు మానసిక ఆరోగ్యం, బాల్యము నుండి వృద్ధాప్యం వరకు వచ్చే వివిధ రకాల మానసిక సమస్యలకు వ్యాధి నిర్ధారణ, సంపూర్ణ చికిత్స సేవలు అందుతున్నాయి. ఇక్కడ నెలకు సుమారు 300 వరకు కేసు నమోదవుతుండగా, ఒక్కో కేసుకు వ్యాధి తీవ్రతను బట్టి 3 నుండి 5 సంవత్సరాల కాలపరిమితితో చికిత్స అందిస్తున్నారు. వ్యసన విముక్తి సేవల్లో భాగంగా మద్యం, పొగాకు/సిగరెట్ , గంజాయి, చరష్, ఒపియాయిడ్ వంటి మాదక ద్రవ్యాల బారిన పడిన వారికి ఇక్కడ పునరావాస సేవలు అందుతున్నాయి. వ్యసన విముక్తికి బాధితులకు కౌన్సిల్లింగ్, అవసరమైన వైద్య సేవలు అందించి, వారికి తిరిగి యధాస్థితి జీవితాన్ని ప్రసాదించడానికి అన్ని విధాల చేయుత అందిస్తున్నారు. దీనితో బాధితుని కుటుంబీకులు ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు. సాధారణ డిఎడిక్షన్ తో ప్రతి నెలా దాదాపు 60 కేసులలో వ్యసన ప్రభావం నుండి స్వేచ్ఛను, పునరావాసాన్ని కల్పిస్తున్నారు. కేసులో బాధితుని స్థితిని బట్టి సమయానుసారంగా తగుచర్యలు చేపట్టడం జరుగుతుంది. మాదక ద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి 8 వారాల పాటు ప్రతి వారం కౌన్సెలింగ్, మార్గదర్శకత్వం ఇస్తారు. ఆ తర్వాత !ర్యాపిడ్ డ్రగ్ ప్యానెల్ టెస్టింగ్ చేసి, ఫలితం నెగెటివ్ అని వస్తే న్యాయస్థానానికి నివేదిక ఇచ్చి కేసు కొట్టేసేలా విజ్ఞప్తి చేస్తారు. వైద్యన్యాయ సంబంధిత సేవలు ఈ విభాగంలో నెలకు 20 కేసులు నమోదు కాగా, నెలకు సగటున 5 గురు వ్యసనం నుండి పూర్తిగా బయటపడి మార్పు చెందుతున్నారు. ప్రతి గురువారం ఆసుపత్రిలోని ప్రత్యేక గదిలో ట్రాన్స్ జెండర్ల కోసం ఒ.పి నిర్వహిస్తున్నారు. వివక్ష లేకుండా రహస్యంగా నిపుణులైన వైద్యులతో చికిత్స, కౌన్సెలింగ్ అందిస్తున్నారు. ప్రత్యేక సేవలు !! క్లినిక్‌లు ట్రాన్స్ జెండర్ క్లినిక్ కు నెలకు సగటున 5 కేసులు వస్తున్నాయి. మానసిక వైద్య విభాగం ద్వారా పోక్సో బాధితులకు సేవలు అందించడం జరుగుతుంది.18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న బాలబాలికలకు లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించే చట్టం కింద మానసిక స్థితి విశ్లేషణ, కౌన్సెలింగ్, వైద్యం, న్యాయస్థానానికి నివేదికలు సమర్పిస్తున్నారు. నెలకు సుమారు 10 కేసులు వస్తుండగా సర్వ జన ఆసుపత్రి తగు చర్యలు తీసుకుంటున్నది. ఖైదీలకు మానసిక చికిత్సలో భాగంగా జైలు నుండి డిమాండ్ ఆధారంగా తీసుకొచ్చే ఖైదీలకు మందులు మరియు కౌన్సెలింగ్ ద్వారా చికిత్స అందిస్తారు. నేషనల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ క్రింద సామాజికంగా బలహీనంగా ఉన్న వారిని గుర్తించి వారికి ఉచిత న్యాయ సహాయం అందేలా చూస్తున్నారు. నెలకు సుమారు 10 మంది ఖైదీలు సమస్యలతో సర్వ జన ఆసుపత్రికి వస్తుండగా, వారికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. మెడికల్ బోర్డు సేవలు !! యూ ఐ డి ఐ క్రింద నెలకు ఇద్దరు చొప్పున ప్రభుత్వ ఉద్యోగుల మానసిక స్థితిని పరీక్షి ంచి పెన్షన్, వారసత్వ హక్కుల కోసమై పనిచేయడానికి అనర్హులు (మెంటల్లి అన్ఫిట్ ) అని ధృవీకరణ పత్రాలు ఇస్తారు. ఈ సంవత్సరం జనవరి ఆగస్టు 26 వరకు సర్వ జనాసుపత్రిలో పోక్సో కేసులు (52), డిఎడిక్షన్ (డ్రగ్స్) (452), సాధారణ ఓ.పి (1809), ఇన్‌పేషెంట్ (67), ట్రాన్స్ జెండర్ (09), ఖైదీలు (51), ఫోరెన్సిక్ డిఎడిక్షన్ (55) కేసులకు చికిత్సలు అందించాం. విద్యా సేవలు !! విద్యార్థులకు శిక్షణకు సర్వ జన ఆసుపత్రి ద్వారా చర్యలు చేపడుతున్నారు. ఇక్కడ ఎంబిబిఎస్ 3వ సంవత్సరం విద్యార్థులకు, ఇంటర్న్‌షిప్ చేసే కొత్త వైద్యులకు క్లినికల్ స్కిల్స్, మానసిక సమస్యలను గుర్తించే విధానంపై తరగతులు నిర్వహిస్తున్నారు. అంతేగాక డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రామ్ ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ సైకియాట్రీ విద్యార్థులకు పూర్తి శిక్షణ ఇస్తున్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఆత్మహత్యల నివారణ దినోత్సవం వంటి సుమారు 20 సందర్భాలలో ప్రజలలో విద్యార్థులలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ప్రస్తుతం ఈ విభాగంలో ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్, ఒక సీనియర్ రెసిడెంట్, ఒక వైద్యుడు, నర్సింగ్ సిబ్బంది మాత్రమే విధుల్లో ఉన్నారు. తగినంత మంది నిపుణులు లేకపోవడంతో సేవలకు కొంత ఆటంకం కలుగుతోందని, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఇతర సైకియాట్రిక్ వైద్యులను ఇక్కడకు డెప్యుటేషన్‌పై నియమిస్తే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని, ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రత్యేక దృష్టితో పరిశీలిస్తున్నారు. రాబోయే కాలంలో సర్వ జన ఆసుపత్రిలో మానసిక వైద్య విభాగాన్ని మరింత పటిష్టం చేసి, బాధితులకు సత్వర చికిత్సలు అందేలా అన్ని చర్యలు చేపడుతున్నారు.




# అన్న దానం మహాదానం అన్న దానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 19, ప్రభాత వార్త:



నగరం లోని 46వ డివిజన్ శ్రీ గణేష్ సాయిరాం యూత్ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, ఎస్ బి ఐ టి చైర్మన్ గుండాల కృష్ణ ప్రారంభించారు.దీనితో పాటు నగరంలో నీ పలు మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదానం ను ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గణనాథుడు ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం కమిటీ సభ్యులు కృష్ణ ను సత్కరించారు.ఈ కార్యక్రమం లో కర్నాటి వీరభద్రం,బిఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,ముక్కాల రాజేష్ ,బండి నవీన్,మధు,స్థానిక పెద్దలు తొగరు భాస్కర్,కమిటీ సభ్యులు పగిళ్ళ బుచ్చి బాబు,గోనెల లక్ష్మణ్,రవి శంకర్,వికాస్,నవీన్, బన్ను,విగ్గు,జస్వంత్,అభి,రాము,నరేష్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 19:( ప్రభాతవార్త ).

ఈ నెల 21న (సోమవారం) ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ అన్నారు.ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇంటి ప్రహరీ గోడ ధ్వంసం

**పోలీసులకు మహిళ ఫిర్యాదు**

పాల్వంచ,సెప్టెంబర్ 19,ప్రభాత వార్త:

పాల్వంచ మండలంలోని సీతానగర్ కాలనీకి చెందిన ఓ మహిళ తన ఇంటి ప్రహరీ గోడను ధ్వంసం చేశారని,ప్రశ్నించగా దుర్భాషలాడి చంపేస్తామని బెదిరించారని ఆరోపిస్తూ పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.బాధితురాలు చింతకాయల పద్మ తెలిపిన వివరాల ప్రకారం..ఆమె తన ఇంటి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుకుంటుండగా,పక్కనే పొలం కలిగిన కేశవాపురం గ్రామానికి చెందిన గంధం వెంగళరావు ఈ ఏడాది జూలై 23వ తేదీ రాత్రి గడ్డపారతో గోడను ధ్వంసం చేశాడని పేర్కొన్నారు.దీనిపై తాను, తన కుమార్తె బండారి దుర్గ ప్రశ్నించగా దుర్భాషలాడి, “ఎవరికైనా చెప్పుకోండి“ అంటూ బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రహరీ గోడ తన పొలంలోకి వచ్చిందనే కారణంతోనే గోడను కూల్చివేశానని సదరు వ్యక్తి చెప్పాడని,ఈ ఘటనలో సుమారు రూ.30 వేల మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు తెలిపింది.గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ ద్వారా సమస్య పరిష్కరించాలని ప్రయత్నించినప్పటికీ, నిందితుడు హాజరుకాకపోవడంతో నష్టపరిహారం కూడా అందలేదని వివరించింది.ఈ నేపథ్యంలో ప్రహరీ గోడను ధ్వంసం చేయడంతో పాటు దుర్భాషలాడి,ప్రాణహాని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు పాల్వంచ రూరల్ ఎస్ఐకి ఇచ్చిన ఫిర్యాదులో కోరింది. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి విచారణ చేపట్టినట్లు తెలిసింది.




# భిన్నత్వంలో ఏకత్వమే మన సంస్కృతి

**ఐక్యతతోనే ప్రగతిపథం సాధ్యం**

**యువత సన్మార్గంలో పయనించాలి**

**అన్నదానం మహోన్నతమైన సేన**

**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

పండుగలు, ఉత్సవాలు సమాజంలో మత సామరస్యానికి, సోదరభావానికి నిదర్శనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 50వ డివిజన్ దుర్జన్ బస్తీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజాకార్యక్రమాన్ని తిలకించారు, అనంతరం అన్నదానాన్ని ప్రారంభించి బస్తీ ప్రజలకు, భక్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెబుతాయన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి జీవించినప్పుడే సమాజం శాంతియుతంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సన్మార్గంలో పయనించి ఆదర్శ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఆకలిని తీర్చే అన్నదానం ఎంతో మహోన్నతమైన సేవా కార్యక్రమమని, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, ఉత్సవకమిటి సభ్యులు సికిందర్ సింగ్, పుణ్ణం సింగ్, గోవింద్ సింగ్, రథం కౌర్, నంగి కౌర్, బహద్దూర్ సింగ్, బీమా సింగ్, పవన్ సింగ్, బల్వం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణపై సెక్యూరిటీ సిబ్బందికి ముగిసిన శిక్షణ

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**



సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ఎస్పీసీ సెక్యూరిటీ సిబ్బందికి నిర్వహించిన 59వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. కొత్తగూడెం ఎస్!!పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన శిక్షణలో ట్రాఫిక్ చట్టాలు, సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ విధులు, క్రౌడ్ కంట్రోల్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమానికి ఏరియా సెక్యూరిటీ అధికారి, ట్రైనింగ్ అధికారి ఎం.డి. జాకీర్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సెక్యూరిటీ సిబ్బందికి క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. శిక్షణ ద్వారా మెయిన్ గేట్లు, చెక్‌పోస్టుల వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించడంతో పాటు ప్రమాదాలను నివారించవచ్చున్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ డి. నారాయణరెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ కె. రాజనర్సు, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకకల్యాణమే లక్ష్యంగా పాదయాత్ర సాగాలి

**ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్య సిపిఐ**

**జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

లోకకల్యాణం, మానవాళి శాంతి, ఐక్యతలే లక్ష్యంగా సాగుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆకాంక్షించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నుంచి తిరుపతి వెంకటేశ్వరస్వామి క్షేత్రం వరకు సుమారు 600 కిలోమీటర్ల మేర చేపట్టిన 'భద్రాద్రి రాముడు టు గోవిందుడు' పాదయాత్ర బృందానికి భద్రాద్రి జిల్లా సరిహద్దులో మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన ఘనంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. సర్వజనుల సంక్షేమం, మానవ సమాజంలో శాంతి నెలకొనాలనే సంకల్పంతో ఈ యాత్ర చేపట్టడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక సాధనతో పాటు సమాజ హితం కోసం ప్రతిరోజూ ఒక చెట్టు నాటుతూ, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడం గొప్ప పర్యావరణ స్పృహకు నిదర్శనమని కొనియాడారు. భక్తిభావానికి సామాజిక స్పృహను జోడించి చేపట్టిన ఈ మహత్తర కార్యం ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. పాదయాత్ర బృందంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, వై. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ మురళి, సనత్, సురేష్ తదితరులు వున్నారు.



## శ్రీలక్ష్మీ గణపతి మండపంలో ఘనంగా పూజలు

**ఐకమత్యంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయం**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వీధిలో ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మీ గణపతి మండపంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణచందర్‌రావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బిందుపల్లవి, మెడికేర్ డయాగ్నస్టిక్స్ అధినేత డాక్టర్ ప్రవీణ్, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, డిస్ట్రిక్ట్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి పల్లపోతు శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ వహీదున్నీస తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిరోజూ పూజా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం శుభపరిణామమని, గ్రామస్తులు ఐకమత్యంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు విజయలక్ష్మి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, స్థానిక వార్డు సభ్యులు లగడపాటి రమేష్‌చంద్, వట్టికొండ సాంబశివరావు, రామకృష్ణ, సురేష్, ప్రవీణ్, శ్రీనివాస్, వీరాచారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

**పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూకల రంగారావు**



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నూకల రంగారావు నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీకి తొలి నుంచి విధేయుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న రంగారావుకు రెండోసారి ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా తనకు కన్నతల్లిలాంటిదని, చివరి వరకు పార్టీలోనే కొనసాగుతానని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు, రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో పాటు రాష్ట్రంలోని పలు బహిరంగ సభల్లో పాల్గొన్నానన్నారు. పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రెండోసారి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ పాల్వంచలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం: కార్పొరేటర్ బత్తుల మధుచంద్



**పాల్వంచ, సెప్టెంబర్ 19, ప్రభాత వార్త :**

పోషకాహారంతో నే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని కేఎంసీ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ అన్నారు. పాల్వంచ 38వ డివిజన్ టీచర్స్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం ,ప్రీస్కూల్ విద్య, ఆరోగ్య సేవలను పరిశీలించిన ఆయన, పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు సమతుల్య పోషకాహారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అనంతరం అంగన్‌వాడీలో నిర్వహించిన చిన్నారుల అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే గర్భిణీ మహిళల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు, బలమైన సమాజం అనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ కోరారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, బీఆర్ఎస్ నాయకులు తుంగపాటి లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు జిలేపల్లి సుగుణవాణి, పెరుమాళ్లపల్లి సౌభాగ్యం, నాగులు, గడ్డం గీత, కాల్వ కలావతి, ఏఎన్ఎం కృపామణి, ఆయాలు మహబూబీ, అన్నపూర్ణ, చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాంకేతికలపై రైతులకు అవగాహన సదస్సు

**యసంగిలో ఆరుతడి పంటలు**

**వేసుకోవాలని ఏడిఏ రవికుమార్ సూచనలు**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త):** వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అధునూతన సాంకేతిక పద్ధతులపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ పంచాయతీలోని రైతులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అశ్వారావుపేట డివిజన్ సంచాలకులు(ఏడిఏ)రవికుమార్ మాట్లాడుతూ సాంకేతిక విధానాలైన రైతుల డిజిటల్ నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ). ఎరువుల అనువర్తనం(ఫర్టిలైజర్ యాప్). ఏడు రకాల వరి సన్న వంగడాలు. నీటి వినియోగం అంశాలు గురించి వివరించారు. ఎలినో ప్రభావం దృష్ట్యా ప్రత్యన్మయంగా యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోవాలని.!!రైతులకు సూచనలిచ్చారు. మర్రిగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచు కాటంరాజు. వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి అనూష. పశు సంవర్ధక వైద్య శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి బుచ్చిబాబు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ప్రశాంత్. సంధ్యారాణి. శాంతి. రైతులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ తీరుపై స్పష్టత కరువు

## హామీల అమలులో తీవ్ర వైఫల్యం

బోనకల్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో తీవ్రంగా విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు విమర్శించారు. ప్రభుత్వ విధానాలు, హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అయోమయం నెలకొందన్నారు. మండలంలోని చిరునోముల గ్రామ శాఖ సమావేశం శాఖ కన్వీనర్ గుంపుల జయరాజు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 15 నుంచి ఇందిరమ్మ ఇళ్ల రెండో



విడత మంజూరు చేస్తామని ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇప్పటికీ స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. మొదటి విడత లబ్ధిదారుల ఎంపికలోనే అనేక వ్యత్యాసాలు చోటుచేసుకున్నాయని, రెండో విడతపై కూడా నిరుపేదలకు స్పష్టత లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులకే పరిమితమైందని, రుణాల మంజూరుపై స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు అందించాల్సిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలులోనూ జాప్యం జరుగుతోందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, పేదల సంక్షేమానికి ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ మండల నాయకులు ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## షైన్ హైస్కూల్లో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహణ..



..బోనకల్, ప్రభాత వార్త:

స్థానిక షైన్ హై స్కూల్లో స్కూల్ స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ చాలా ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మూడో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థుల వరకు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బానోత్ జ్యోతి ఉప సర్పంచ్ బానోత్ కొండా విచ్చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎలక్షన్స్ ని నిర్వహించడం అనేది చాలా మంచి విషయమని దీనివల్ల పిల్లల్లో ఎలక్షన్స్ పట్ల అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ఈ ఎలక్షన్స్ నిర్వహించినందుకు షైన్ హై స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్వర్ పాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల పిల్లలకి ఎలక్షన్ అంటే ఏమిటి? ఓటింగ్ అంటే ఏమిటి? ఓటింగ్ యొక్క ప్రాధాన్యత అనే అంశాల మీద ఒక అవగాహన వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి, సోషల్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, త్రివేణి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులు ఆందోళన చెందవద్దు

## ఖాళీ గన్ని సంచులకు సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో నగదు జమ

ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 19 :

ముదిగొండ మండలంలో మార్క్‌ఫెడ్‌కు మొక్కజొన్నలు విక్రయించిన రైతులు ఖాళీ గన్నిసంచుల డబ్బుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి తెలిపారు. ఖాళీ గన్నిసంచులకు సంబంధించిన నగదు



చెల్లింపులు సోమవారం నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నట్లు వెల్లడించారు. మొక్కజొన్నలు విక్రయించిన రైతులకు ఖాళీ గన్నిసంచుల చెల్లింపులు అందకపోవడంతో నెలకొన్న సమస్యను మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారావు దృష్టికి తీసుకెళ్లినట్లు చైర్మన్ తెలిపారు. దీనిపై స్పందించిన అధికారులు రైతులకు చెల్లింపులు చేయనున్నట్లు స్పష్టం చేశారని పేర్కొన్నారు. ప్రతి రైతు మార్క్‌ఫెడ్‌కు విక్రయించిన మొక్కజొన్నలకు ఉపయోగించిన గన్నిసంచుల సంఖ్య ఆధారంగా ఒక్కో ఖాళీ గన్నిసంచికి రూ.21.80 చొప్పున ప్రభుత్వం చెల్లించనున్నట్లు తుపాకుల యలగొండస్వామి తెలిపారు. సోమవారం నుంచి నగదు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నందున రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఆయన సూచించారు.

# పోలీస్ స్టేషన్‌ను సీపీ ఆకస్మికంగా తనిఖీ

## సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 19

పోలీస్ స్టేషన్‌ను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్‌లో ఉన్న కేసులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. నేరాలు, నేరస్తులకు సంబంధించిన వివరాలను పోలీస్ కంప్యూటర్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. దర్యాప్తులో ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో భద్రపరచాలని ఆదేశించారు. జాతీయ నిఘా వ్యవస్థ, తెలంగాణ నేర పరిశోధన వ్యవస్థ వంటి సాంకేతిక వేదికలను దర్యాప్తులో సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు భూ వివాదాలకు సంబంధించిన కేసుల్లో నిర్దేశిత ప్రామాణిక విధానాలను తప్పనిసరిగా పాటిస్తూ నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని అన్నారు. చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గంజాయి తదితర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు విద్యార్థులు, యువతతో పాటు ప్రజలకు సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, రహస్య సంఖ్యల ద్వారా జరిగే మోసాలు, డిజిటల్ చెల్లింపుల మోసాలు, నకిలీ లింకులు, డిజిటల్ అరెస్టులపై ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు పెండింగ్‌లో



ఉన్న కేసులను చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసి, కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రతి కేసులో దర్యాప్తు నాణ్యత, ఆధారాల సేకరణ, కేసు నమోదు వివరాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, వాటిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని అన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, నేరస్తులపై నిఘా, ప్రజలకు భద్రత కల్పించే విషయంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎకో క్లబ్.



బోనకల్, ప్రభాతవార్త :

తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లింగమనేని నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బోనకల్ సర్పంచ్ శ్రీమతి బాణోత్ జ్యోతి.ఉప సర్పంచ్ బాణోత్ కొండ. బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రాజేశ్వరి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం



జరిగింది. కళాశాలలో ప్రతి ఒక్క విద్యార్థి ఒక్క మొక్కను నాటాలి అని సర్పంచ్ బాణోత్ జ్యోతి విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల చేత స్లోగన్స్ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి .తిరుపతిరావు అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, శాంతి ప్రియ, లైబ్రేరియన్ మోహన్, యుడిసి మదార్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో పచ్చదనం పరిమళించాలి

చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 19

ప్రతి పాఠశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాలని సర్పంచ్ ఒటినబోయిన లక్ష్మి సూచించారు మండల పరిధిలోని పాతర్లపాడు పాఠశాల లో శనివారం మొక్కలు నాటారు... ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనాన్ని మరింత పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు మొక్కలు



నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు పాఠశాలల్లో నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

వార్త



# సాగర్ కాలువకు రాజకీయ గండి...?

**వృథాగా పోతున్న సాగర్ జలాలు..?**

**రాపల్లె మేజర్ కాలువకు గండి పెట్టిన రైతులు..!**

**ఊరకుంట చెరువు నిండి అలుగుద్వారా వృథాగా పోతున్న సాగర్ జలాలు...**

**వరదకు కొట్టుకుపోయిన చేపలు...**

**ఐదు లక్షల నష్టం వాటిల్లిందని మత్స్య సంఘం లబోదిబో**

**చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు...?**

కొణిజర్ల, సెప్టెంబర్ 19: ప్రభాతవార్త

ఎల్నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు లేక ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక రైతులు పంటలు వేసే దుస్థితి లేకపోవడం జరిగింది మరో ప్రక్క పశుపక్షాదులకు జీవనాధారమైన చెరువులు కుంటలు అడుగంటిపోయిన దైన్యంతో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతుండడంతో.. తీవ్ర కరువు పరిస్థితులు దాపరించే దుస్థితి వస్తుందని ముందస్తు అంచనాలతో , అటు సమస్యను ఎదుర్కొవాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులు కుంటలు నింపాలని సాగర్ జలాలను ఇటీవల కొద్ది రోజుల క్రితం నీటిని విడుదల చేసింది. ఒకవైపు అధికారు చెరువులను నింపుతున్న క్రమంలోనే





శుక్రవారం రాత్రి సమయంలో రాపల్లె మేజర్ సాగర్ కాలువకు చింతకాని మండలం నాగిలిగొండ రైతులుఅక్రమంగా గండి పెట్టారు. అర్ధరాత్రి సమయంలో గ్రామానికి చెందిన కొంతమంది రైతులు కొణిజర్ల మండలం పెద్ద గోవతి గ్రామ సమీపంలో జేసీబీ సహాయంతో గండి పెట్టారు. తద్వారా గ్రామానికి సమీపంలో ఉన్న ఊరకుంట చెరువు సమీపంలో చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు పడి సాగర్ జలాలు వృథాగా బయటకు పోతున్నాయి. దీంతో చెరువులో మత్స్య సంఘం సభ్యులు పోసిన చేపలన్నీ వరద నీటిలో కొట్టుకుపోయాయి. సుమారు 5 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని మత్స్య సహకార సంఘం సభ్యులు లబోదిబోమంటున్నారు. ఎటువంటి అనుమతి లేకుండా సాగర్ కాలువకు గండి పెట్టినా అధికారు మాత్రం చోద్యం చూస్తున్నారు తప్ప సంబంధిత వారిపై చర్యలకు వెనకడుగు వేస్తున్నారు. గండిని వెంటనే పూడ్చి నష్టపోయిన తమను ఆదుకోవాలని మత్స్య శాఖ అధికారులను సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇలా నీటి వృథా 24 గంటలు గడుస్తున్నా కూడా గండిని పూడ్చే చర్యలు చేపట్టకపోవడంతో రాజకీయ అండదండలు ఉంటేనే ఎటువంటి ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా జెసిబి సహాయంతో ఇలా అక్రమంగా సాగర్ కాలువకు గండి పెట్టినారనే అనుమానాన్ని స్థానిక గ్రామస్తులు,ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వాతావరణ పరిస్థితులు దృష్ట్యా నీటి వృథాని అరికట్టి పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అక్రమంగా సాగర్ కాలవు గండి పెట్టింది వాస్తవమేనని సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని స్థానిక కొనిజర్ల ఇరిగేషన్ ఏఈ నాగేంద్రరావు తెలిపారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు







**భక్తులకు ఇబ్బందులు లేకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలి**

**నిమజ్జన ఘాట్ల వద్ద భద్రతకు పెద్దపీట**

**ఆలయ పునర్నిర్మాణ పనుల్లో నాణ్యతకు రాజీ వద్దు : కలెక్టర్ అంకిత్**

భద్రాచలం, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త):

భద్రాచలంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రాచలం గోదావరి నది తీరంలోని నిమజ్జన ఘాట్లను సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

### ఘాట్ల వద్ద పటిష్ట భద్రత

నిమజ్జన ఘాట్ల వద్ద బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాలు, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా రక్షణ చర్యలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.

### మూడు రోజులూ అధికారుల నిఘా

పోలీస్, రెవెన్యూ, రవాణా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, అటవీ, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతీ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు.

### దేశం నలుమూలల నుంచి భక్తులు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భద్రాచలానికి తరలిరానున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. నిర్దేశించిన ప్రదేశాల్లోనే విగ్రహాల నిమజ్జనం చేపట్టాలని స్పష్టం చేశారు.

### పార్కింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక

వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నదీ ఘాట్ ప్రాంతంలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని భక్తులకు సూచించారు.

### మద్యం సేవించి రావొద్దు

వినాయక నిమజ్జన కార్యక్రమానికి మద్యం సేవించి రావద్దని కలెక్టర్ సూచించారు. విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరిగేలా మండపాల నిర్వాహకులు సహకరించాలని కోరారు.

### ఊరేగింపుల్లో క్రమశిక్షణ పాటించాలి

గణేశ్ మండపాల నిర్వాహకులు, భక్తులు ఊరేగింపుల్లో క్రమశిక్షణ పాటించాలని కలెక్టర్ సూచించారు. పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా శాంతియుతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

### డీజేలకు చెక్

ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దంతో కూడిన సంగీతాన్ని వినియోగించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్, మున్సిపల్ శాఖల సూచనల మేరకే ఊరేగింపులు నిర్వహించాలని సూచించారు.

### ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన

అనంతరం కలెక్టర్ అంకిత్ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఉత్తర ద్వారం, చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, మాడవీధులు తదితర ప్రాంతాల్లో జరుగుతున్నపనులనుక్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### నిర్మాణాల్లో నాణ్యతే కీలకం

ఆలయ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీపడవద్దని కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణాలు దశాబ్దాల పాటు పటిష్టంగా ఉండేలా పనులు చేపట్టాలని సూచించారు.

### పుష్కరాల నాటికి ఘాట్ల పనులు పూర్తి

గోదావరి పుష్కరాల ప్రారంభానికి ముందే గోదావరి పరివాహక ప్రాంతంలోని ఘాట్లు, అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ కృష్ణ, డీఎస్పీ అరుణ్‌కుమార్, పంచాయతీ ఈఓ శ్రీనివాస్‌రావు, దేవస్థానం ఈఓ దామోదర్‌రావు, ఎంపీఐ వెంకట పుల్లయ్య, ఇరిగేషన్ ఏఈఈలు రవితేజ, గణేష్, ఐటీసీ ప్రతినిధులు చెంగల్‌రావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోగుల భద్రత-నాణ్యమైన వైద్య సేవలే ధ్యేయం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు**



ఖమ్మం వైద్య విభాగం, సెప్టెంబర్ 19(ప్రభాత వార్త )

పాలేరు నర్సింగ్,మెడికల్ కాలేజీలో పేషంట్ సేఫ్టీ వారోత్సవాలలో భాగంగా ఈరోజు వరల్డ్ స్నేక్ బైట్ అవేర్‌నెస్ డే 190926 పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు మాట్లాడుతూ..వైద్య చికిత్సలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం, రోగుల భద్రతకు (పేషెంట్ సేఫ్టీ ) అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం,ప్రతి వైద్యుడి, ఆరోగ్య కార్యకర్త ప్రాథమిక బాధ్యత అని,శనివారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పాలేరు నర్సింగ్ !! మెడికల్ కాలేజీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పేషెంట్ సేఫ్టీ వీక్ (సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు), అలాగే వరల్డ్ స్నేక్ బైట్ అవేర్‌నెస్ డే అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. రామారావు మాట్లాడుతు,రోగుల భద్రత - నిరంతర పర్యవేక్షణ ఆసుపత్రుల్లో సరైన రోగ నిర్ధారణ, సురక్షితమైన మందుల పంపిణీ,ఇన్‌ఫెక్షన్ల నియంత్రణ వంటి అంశాల్లో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని,రోగులు, వారి బంధువులు కూడా తమకు అందుతున్న వైద్య చికిత్స, మందుల వివరాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పాముకాటు - అపోహలు వీడాలి, ప్రాణాలు కాపాడాలి గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రజల్లో పాముకాట పట్ల మూఢనమ్మకాలు, అపోహలను వీడాలని సూచించారు.తక్షణమే ప్రథమ చికిత్స బాధితుడిని కంగారు పడకుండా ప్రశాంతంగా ఉంచాలి,కాటు వేసిన శరీర భాగాన్ని వీలైనంత కదలకుండా స్థిరంగా ఉంచాలి,శరీరానికి ఉన్న గాజులు, ఉంగరాలు, బిగుతైన బట్టలను వెంటనే తొలగించాలి అని,ఏమాత్రం ఆలస్యం చేయకుండా 108 లేదా ఇతర వాహనాల ద్వారా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాల ని, గాయం వద్ద బ్లేడులతో కోయడం, విషాన్ని నోటితో పీల్చడం చేయకూడదు అని,రక్త ప్రసరణ ఆగిపోయేలా గట్టిగా తాడు లేదా వస్త్రంతో కట్లు (టూర్నికేట్స్ ) కట్టరాదు అని,మంత్రాలు, తాయెత్తులు, నాటు వైద్యం పేరుతో విలువైన కాలాన్ని వృధా చేయకూడదు అని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా 'యాంటీస్నేక్ వెనమ్' జిల్లా కేంద్ర ప్రధాన ఆసుపత్రితో పాటు ఖమ్మం జిల్లాలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాముకాటు విరుగుడు ఇంజెక్షన్లు (యాంటీ స్నేక్ వెనోమ్ ఏ ఎస్ వి ) ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో పొలాల్లో పనులకు వెళ్లే రైతులు, కూలీలు గమ్ బూట్లు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాలేరు మెడికల్ !! నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, వైద్య అధ్యాపకులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ 2027 ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరం**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 19: (ప్రభాతవార్త)

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ)2027 పరీక్షల కోసం ఎస్.టి, ఎస్.సి, బి.సి. అభ్యర్థులకు రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఉచిత ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ సంస్థ (టి సి ఆర్ !! టి ఐ), శ్రీరామ్స్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ భాగస్వామ్యంతో రాజేంద్రనగర్‌లోని మానస హిల్స్ వద్ద గల ఎస్టీ స్టడీ సర్కిల్‌లో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా 100 మందిని (ఎస్టీ75, ఎస్సీ15, బీసీ10) ఎంపిక చేస్తారని, గత ఐదేళ్లలో ప్రిలిమ్స్ అర్హత సాధించిన ఎస్టీ అభ్యర్థులను మరో 20 మందిని కలిపి మొత్తం 120 మందిని ఈ శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుందని ఉప సంచాలకులు అన్నారు. డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని, 21 నుండి 32 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని, వికలాంగ అభ్యర్థులకు 35 సంవత్సరాల వరకు మినహాయింపు ఉంటుందని, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షలలోపు ఉండాలని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు 8 నెలల పాటు ఉచిత వసతి, భోజనంతో పాటు స్టడీ మెటీరియల్ అందిస్తారని ఉప సంచాలకులు అన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి ఈ నెల 23వ తేదీ వరకు గడువు ఉందని, ప్రవేశ పరీక్ష నెల 27వ తేదీన నిర్వహించబడుతుందని, సర్టిఫికేట్ల పరిశీలన !! ఇంటర్వ్యూలు అక్టోబరు 1వ తేదీన చేపట్టి, ఎంపిక జాబితా ప్రకటన అక్టోబరు 2 న చేయనున్నట్లు!! తెలిపారు. తరగతులు అక్టోబరు 5వ తేదీ నుండి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు, ఇతర వివరాల కోసం https://welfare.sriramsias.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బడి బాగుంటే.. పిల్లల భవిష్యత్తు బాగుంటుంది!

**జలగం నగర్ జడ్పీహెచ్ఎస్‌కు ఐదుగురు ఉత్తమ ఉపాధ్యాయుల ఘనత**

**400 మందికి పైగా విద్యార్థులతో కళకళ.. తల్లిదండ్రుల్లో పెరిగిన విశ్వాసం**

**'నో బ్యాగ్ డే'లో తల్లిదండ్రుల సమావేశం**



ప్రభాతవార్త, ఖమ్మం రూరల్:

ఆ బడి గేటు దాటితే పిల్లల సందడి.. తరగతి గదుల్లో పాఠాల సందడి.. ఉపాధ్యాయుల బోధనలో బాధ్యత.. తల్లిదండ్రుల్లో నమ్మకం.. వెరసి జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇప్పుడు విద్యార్థులతో కళకళలాడుతోంది. ఒకప్పుడు ప్రభుత్వ బడి అంటే పెద్దగా ఆసక్తి చూపని పరిస్థితుల్లో.. ప్రస్తుతం 400 మందికి పైగా విద్యార్థులు చదువుతుండటం పాఠశాలపై తల్లిదండ్రుల్లో పెరిగిన విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది.

ఇదే పాఠశాలకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకోవడం మరో విశేషం. తమ పిల్లలకు మంచి విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆశకు.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలనే ఉపాధ్యాయుల నిబద్ధత తోడైతే ప్రభుత్వ పాఠశాలలు కూడా ఎంతటి ఆదరణ పొందగలవో జలగం నగర్ జడ్పీహెచ్ఎస్ చాటిచెబుతోంది.

### ఐదుగురికి ఘన సన్మానం

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు జలగం నగర్ జడ్పీహెచ్ఎస్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఐదుగురిని ఘనంగా సన్మానించారు. 4వ వార్డు కౌన్సిలర్ బోయిన కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను సత్కరించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శాంసన్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ఆర్. ఆదిలక్ష్మి, ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఎస్‌కే. సజీదా బేగం, తెలుగు ఉపాధ్యాయులు టి. చీనియా, హిందీ ఉపాధ్యాయులు ఎండీ. షబుద్దీన్ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. ఒకే పాఠశాలకు చెందిన ఐదుగురికి జిల్లా స్థాయి గుర్తింపు రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఆనందం వ్యక్తమైంది.

### పిల్లల సంఖ్యే నమ్మకానికి నిదర్శనం

చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత మాట్లాడుతూ.. 400 మందికి పైగా విద్యార్థులు చదువుతుండటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం అంటే కేవలం సంఖ్య కాదని.. ఆ పాఠశాలపై తల్లిదండ్రులకు ఏర్పడిన నమ్మకానికి అది ప్రతిబింబమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు.

పిల్లలకు పుస్తకాల్లోని పాఠాలతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత నేర్పుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. అవసరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### పుస్తకాలు పక్కన పెట్టి.. ప్రతిభకు పదును

ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే 'నో బ్యాగ్ డే' కార్యక్రమాన్ని కూడా పాఠశాలలో నిర్వహించారు. ఆ రోజు పుస్తకాల సంచులు పక్కన పెట్టి విద్యార్థులు తమలోని ప్రతిభను బయటకు తీసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యం, సామాజిక అవగాహన పెంపొందించే కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అనంతరం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల చదువు, ప్రగతి, పాఠశాలలో అందుతున్న సదుపాయాలు, భవిష్యత్తులో అవసరమైన అభివృద్ధి పనులపై చర్చించారు. తమ పిల్లలు చదివే బడిలోనే ఐదుగురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు రావడం తల్లిదండ్రుల్లో ఆనందాన్ని నింపింది.

కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గండు విజయలక్ష్మి, గ్రామ దీపిక ఏర్పుల ప్రమీల, యువజన కాంగ్రెస్ నాయకులు బోయిన సాయి యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాల్వంచలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు హర్షణీయం

**క్రీడలతో ఆరోగ్యం, ఉత్సాహం..**

**80 ఏళ్లు దాటిన వారూ పోటీల్లో పాల్గొనడం విశేషం**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

పాల్వంచ పట్టణంలో ఐస్టా-2026 జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 8వ డివిజన్ శ్రీనివాసకాలనీలో శ్యామలా గోపాలన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలను శనివారం ఆయన సందర్శించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని, పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. పాల్వంచలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. 80-85 ఏళ్ల వయస్సు దాటిన క్రీడాకారులు సైతం ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పాల్వంచకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు వై. వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, కందుకూరి రాము, బూసి శ్రీను, వాసు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ జిల్లా పాలకవర్గ ఎన్నికలకు షెడ్యూల్

**15 స్థానాలకు సెప్టెంబర్ 24న నామినేషన్లు**

కొత్తగూడెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్రాంచ్ పాలకవర్గ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారిగా నియమించిన నేపథ్యంలో ఎన్నికల అధికారి ఎన్నికల నోటీసు జారీ చేశారు. మొత్తం 15 జిల్లా కార్యవర్గ సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పాల్వంచ ఐడీఓసీలోని జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల పరిశీలన 25న, ఉపసంహారణ 26న నిర్వహిస్తారు. 26న సాయంత్రం 3 గంటల తర్వాత తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. అవసరమైన స్థానాల కంటే ఎక్కువ అర్హ నామినేషన్లు లేకపోతే అదే రోజు సాయంత్రం 5 గంటల తర్వాత ఏకగ్రీవ ఎన్నికైన వారి పేర్లను ప్రకటిస్తారు. పోటీ ఉంటే అక్టోబర్ 4న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఐడీఓసీలో పోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనతో పాటు ఆఫీస్ బేరర్ల ఎంపిక చేపడతారు. నామినేషన్ రుసుము రూ.10 వేలు కాగా, అభ్యర్థి స్వయంగా నామినేషన్ దాఖలు చేయడంతో పాటు ప్రపోజర్, సెకండ్ ప్రపోజర్ ఉండాలి. రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు సమర్పించాలి. ఓటర్లు తప్పనిసరిగా ఐఆర్‌సీఎస్ గుర్తింపు కార్డు లేదా ఆధార్ వెంట తెచ్చుకోవాలని ఎన్నికల అధికారి సూచించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన 70వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు



**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 19.**

మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పినపాక,కరకగూడెం మండలాలకు చెందిన ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు ఎంఈఓ కొమరం నాగయ్య తెలిపారు.క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో విద్యార్థుల మార్చ్‌పాస్ట్, క్రీడా జ్యోతి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం వివిధ క్రీడాంశాల్లో పోటీలు ప్రారంభమయ్యాయి. కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, రన్నింగ్‌తో పాటు వివిధ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పీఈడీ వీరన్న తెలిపారు.విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దారుఢ్యం,క్రమశిక్షణ, జట్టు భావనను అభివృద్ధి చేయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాగబోయిన చందర్‌రావు, ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్‌రెడ్డి,పినపాక పాఠశాల హెచ్ఎం రామిరెడ్డి,పీఈడీలు వీరన్న,అనిల్, వరలక్ష్మి,రాములమ్మ, బాలరాజు, మహేష్, విజయలక్ష్మి,విజయ, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పీఈటీలు,విద్యార్థులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలించిన తహసీల్దార్.



**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబరు 19.**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏడూళ్ల బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఓటర్ల నమోదు,సవరణ ప్రక్రియను తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు,మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ తీరును ఆయన పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఓటర్ల వివరాల్లో తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి సవరణలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం కార్యదర్శి సంధ్య,బిఎల్ఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ దరఖాస్తుల పరిశీలన ప్రారంభం.

**పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 19.**



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో శనివారం కొత్తగా చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన నిర్వహించారు.పీఆర్ ఏఈ వంశీ,స్థానిక సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ శిరీషతో కలిసి ఇంటింటి సర్వే చేపట్టారు. దరఖాస్తుదారుల అర్హత,కుటుంబ పరిస్థితులు, సంబంధిత వివరాలను పరిశీలించారు. పరిశీలన ప్రక్రియలో భాగంగా అధికారులు ఇంటివద్దే వివరాలు నమోదు చేస్తున్నట్లు పీఆర్ ఏఈ వంశీ తెలిపారు.అర్హులైన వారికి పింఛన్ అందేలా ప్రక్రియ కొనసాగుతోందన్నారు . వెరిఫికేషన్ సమయంలో ఎవరికి ఎటువంటి నగదు చెల్లించవద్దని ఈ సందర్భంగా ఎంపీడీవో సంకీర్త్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి అరుణ శ్రీ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మహాగణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త సెప్టెంబర్ 19:**

తెలంగాణలో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న ఖైరతాబాద్ శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల ఆత్మీయ ఆహ్వానం మేరకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం హైదరాబాద్ లోని ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, గణనాథునికి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ వాణి, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిషోర్ యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మణుగూరులోని సుందరయ్య నగర్ లో శుక్రవారం రాత్రి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు విశేష సంఖ్యలో పాల్గొని, విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. అనంతరం స్వామివారికి 101 రకాల నైవేద్యాలు, తీర్థప్రసాదాలను భక్తిప్రపత్తులతో సమర్పించారు. ఈ కార్యక్రమంలో నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పోలోజు సతీష్ చారి, పసునూరి రాము, సాయి, యశ్వంత్ పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాల్లో డీజేలకు అనుమతి లేదు

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:**




గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అశ్వాపురం పోలీసులు అప్రమత్తమయ్యారు. నిమజ్జన కార్యక్రమాల్లో డీజే సౌండ్ వినియోగానికి అనుమతి లేదని అశ్వాపురం సిఐ సిహెచ్ ఎల్లయ్య స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే విధంగా డీజేలు,భారీ సౌండ్ సిస్టమ్స్ వినియోగిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తి పేరుతో నిబంధనలు ఉల్లంఘించొద్దని,గణనాథుడి నిమజ్జనం ఆనందంగా,ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని,అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని వారు సూచించారు.పండుగ అందరిదీ, ప్రశాంతత బాధ్యత కూడా అందరిదే అని పేర్కొంటూ,యువత అత్యుత్సాహానికి దూరంగా ఉండాలని,రహదారులపై ప్రజలకు,వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ఊరేగింపులు నిర్వహించాలన్నారు.అదేవిధంగా మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం,ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం, అనుమతులు లేకుండా సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## మద్దులపల్లి లో రహదారుల అభివృద్ధికి కృషి

**కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

మద్దులపల్లి గ్రామం లో రహదారుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఆ పంచాయతీ సర్పంచ్ పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు.గ్రామం లో రహదారులపై గ్రావెల్ పోసి చదును చేసి అభివృద్ధి పరచడం ,మోరీలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. .అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జానపాటి వీరన్న,కాట్రాల కోటయ్య, గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి, పోలేబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు ఆర్టీసీ డిపో నుండి నూతన బస్సు సర్వీసులు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:**



మణుగూరు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తుల సౌకర్యార్థ డిపో నుండి హైదరాబాద్, తిరుపతిలకు నూతన బస్సు సర్వీసులను పునరు ద్ధరించినట్లు డిపో మేనేజర్ కె. శ్యాం సుందర్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఈ నూతన సర్వీసులు మణుగూరు నుండి బయలుదేరి ఏటూరునాగారం, హనుమకొండ మీదుగా హైదరాబాద్ బిహెచ్ఈఎల్కు చేరుకుంటాయన్నారు. మణుగూరు నుండి ప్రతిరోజు రాత్రి 07:00, 08:00, 09:00 గంటలకు హైదరాబాద్‌కు బస్సులు అందుబాటులో ఉంటాయని, తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ నుండి రాత్రి 08:00, 08:45, 09:00 గంటలకు మణుగూరుకు బయలుదేరుతాయని తెలిపారు. అలాగే తిరుపతి వెళ్లే భక్తుల కోసం ప్రతిరోజు మధ్యాహ్నం 03:00 గంటలకు నేరుగా తిరుపతికి సర్వీసు నడుస్తుందని వివరించారు. ఈ రవాణా సౌకర్యాన్ని మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలు, విద్యార్థులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం స్థానిక బస్టాండ్ లేదా ఆర్టీసీ వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## లారీ ఓనర్స్ అన్నదానం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:**

మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వినాయక చవితి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గద్దం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు తోట రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి బాబు, శివ సైదులు హాజరై వినాయకుడికి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల సత్యనారాయణ, కార్యదర్శి సురేందర్ రెడ్డి, కోశాధికారి జయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు తాత అబ్బాయి, చంద్రరావు, 14 టైర్స్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, జీవరత్నం, తూపుడి శ్రీను, గోవింద్,సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులు, లారీ ఓనర్స్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:**



మండలంలోని చినరాయి గూడెం గ్రామంలో శనివారం డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించారు. కొమరం మధుకిరణ్ ఆధ్వర్యంలో ఈ సర్వే ప్రక్రియ కొనసాగగా సర్వేలో భాగంగా కేటాయించిన ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన పొలానికి నేరుగా వెళ్తున్నారు. అక్కడ సాగులో ఉన్న పంటను పరిశీలించి, ఫొటోలు తీసి పంట వివరాలతో సహా డీసీఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ సర్వే ప్రక్రియను వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబర్ల వారీగా వివరాలు, ఫొటోల నమోదును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లం నర్సింహారావు, కుంజ భద్రయ్య, కుంజ క్రిష్టయ్య, సత్యం, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేరాల బాట విడిచి.. సత్ప్రవర్తనతో మెలగండి: డీఎస్పీ

**ఇల్లందు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

రౌడీషీటర్లు నేరాల బాటను పూర్తిగా విడిచిపెట్టి సత్ప్రవర్తనతో మెలుగుతూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్నబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడినా చట్టం తన పని తాను చేస్తుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఆదేశాల మేరకు శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో సబ్‌డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. డీఎస్పీ



వెంకన్నబాబు రౌడీషీటర్లతో నేరుగా మాట్లాడి వారి ప్రవర్తనలో మార్పు రావాల్సిన అవసరాన్ని వివరించారు. ఇకపై బెదిరింపులు, దాడులు, అక్రమ వసూళ్లు, భూ వివాదాలు, ఇతర నేర కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతర పోలీసు నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. గతాన్ని మరచి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడుపుతూ సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని, పోలీసుల సూచనలను పాటించి శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని డీఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐలు సురేష్, సత్య నారాయణ, ఎస్సైలు తిరుపతి, ఉమా, సారం గపాణి తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రీప్రైమరీ చిన్నారులకు విద్యకు బలమైన పునాది

**టేకులపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనేక ఉచిత సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీఎస్ వాగొడ్డు తండ ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న అన్నారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రీప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా చిన్నారులకు చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తిని పెంపొందించే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో



పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రీప్రైమరీ స్థాయి నుంచే పిల్లలకు విద్యాబోధన అందించడం అభినంద3నీయమని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న ఉచిత విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మ కోరారు. "ప్రైవేట్ విద్య వద్దు – ప్రభుత్వ విద్య ముద్దు" అనే భావనతో ప్రతి గ్రామంలో ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు పిల్లల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ తమ పిల్లల విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రీప్రైమరీ టీచర్ మాలోత్ రాణి, ఉపాధ్యాయులు భాను ప్రియ, మాలోత్ చైతన్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో అన్నదాన మహోత్సవం

**ఇల్లందు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి, స్థానిక కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ హాజరయ్యారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం





అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే సతీమణికు శాలువాలతో సత్కరించి సన్మానించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా ఉందని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, మడుగు వెంకటలక్ష్మి, వార్డు మహిళా అధ్యక్షురాలు ఉట్ల జ్యోతి, వార్డు ప్రధాన కార్యదర్శి రోజా, రాజేష్, రావూరి వెంకట్, నమవరపు సంతోష్, శ్యామ్, ముత్తయ్య, శేఖర్, రవి, నవ్యతో పాటు విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు రద్దు చేయాలి

**ఇల్లందు అర్బన్, ్రపభాతవార్త:**

యూపీఐ చెల్లింపులపై ఛార్జీల విధింపు ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఇల్లందు పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం పట్టణంలోని బుగ్గవాగు భగత్‌సింగ్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల పేరుతో సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులపై అదనపు ఆర్థిక భారం మోపడం సరికాదన్నారు. భవిష్యత్తు అంతా డిజిటల్‌మయం, నగదు రహిత ఆర్థిక వ్యవస్థ అంటూ ప్రచారం చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు




విధించే దిశగా చర్యలు చేపట్టడం ప్రజలపై భారాన్ని మోపడమేనన్నారు. ఫోన్‌పే, గూగుల్‌పే వంటి డిజిటల్ చెల్లింపు విధానాలను వినియోగించే ప్రజలు, చిరు వ్యాపారులపై ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకూడదని డిమాండ్ చేశారు. ఒకవైపు పెద్ద కార్పొరేట్ సంస్థలకు భారీ రాయితీలు కల్పిస్తూ, మరోవైపు సామాన్య ప్రజలపై పన్నులు, ఛార్జీల పేరుతో భారం మోపడం తగదన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకుడు వేముల గురునాథం, టీయూసీఐ నాయకులు పీల్లి మల్లేష్‌కుమార్, బోళ్ల సీతారాములు, మోటం సంపత్, వెంకటయ్య, సందీప్, వీరభద్రం, సీహెచ్ వెంకటేష్, బొల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# నాటిన మొక్కలను సంరక్షించాలి



**ా మేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం లో అన్ని పాఠశాలల్లో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ను శనివారం నిర్వహించా రు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, విద్యార్థుల్లో మొక్కల పెంప కంపై అవగాహన కల్పించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 2,000 మొక్కలను పాఠశాలల ప్రాంగణాల్లో నాటారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు పాఠశాల సిబ్బంది తీసుకునేలా ఎంఈఓ జి. వెంకట్, హెచ్‌ఎం లు అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరమై న వాతావరణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పాఠశాలలో మొక్కలను నిరంతరం సంరక్షించాలని సూచించారు. "ఒక మొక్కను నాటడం మాత్రమే కాకుండా, దానిని పెంచి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పచ్చని పాఠశాలలు – ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది" అని ఎంఈఓ వెంకట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బందికి విద్యాశాఖ తరఫున ఎంఈఓ అభినందనలు తెలిపారు.

# కుర్నవల్లిలో అన్నదానం

**తల్లాడ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కొన్నవల్లి గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల



సందర్భంగా బొడ్రాయి సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఎస్సై వెంకటకృష్ణ పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకాగా పోటీలు నిర్వహించగా విజేతలకు ఎస్ఐ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏ కోటిరెడ్డి పోతురాజు కోటయ్య బాల గణేష్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలీ..

**చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ 19**

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో మానవీణ కోణంలో చింతకాని ప్రభుత్వ ఆసుపత్రికి సైరింజిల్ ను అందజేయడం జరిగిందని వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని కోరారు అలాగే గ్రామాలలో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని అన్నారు,

# ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్న 'నర్సరీ' దందా

**గిరిజన భూముల్లో గిరిజనేతరుల హవా!**

**నిబంధనలకు నిలువునా తిలోదకాలు:**

దమ్మపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

దమ్మపేట మండలంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార నర్సరీల నిర్వహణ విపరీతంగా పెరిగిపోతోంది. ఏజెన్సీ ప్రాంతమైన ఈ మండలంలో చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నర్సరీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. గిరిజనుల చట్టబద్ధమైన హక్కులను కాపాడాల్సిన ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలకు తిలోదకాలిస్తూ గిరిజనేతరుల హవా కొనసాగుతుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నర్సరీలు పుట్టగొడుగుల్లా వెలుస్తుండటం



స్థానికంగా కలకలం రేపుతోంది. గిరిజనుల చట్టబద్ధమైన హక్కులను కాపాడాల్సిన ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనలకు తిలోదకాలిస్తూ గిరిజనేతరుల వ్యాపార హవా !!మడు పువ్వులు ఆరు కాయల వలే విరాజిల్లుతూ పెట్రోగిపోతుంది. గిరిజనులకు చెందిన వ్యవసాయ భూములను సంవత్సరాల తరబడి అత్యంత తక్కువ కౌలుకు లీజులకు తీసుకుంటూ కొందరు నర్సరీ వ్యాపారాలు సాగిస్తున్నారు. మరికొందరు వ్యాపారులు బినామీల పేర్లతో గిరిజన భూములను తక్కువ ధరలకు విచ్చలవిడిగా కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా వచ్చే సబ్సిడీలను అనుభవిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏజెన్సీ భూ చట్టాలను ఉల్లంఘిస్తూ సాగుతున్న అక్రమ నర్సరీలపై రెవెన్యూ, ఉద్యానవన శాఖ అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపాలని, గిరిజనుల హక్కులను కాపాడాలని స్థానిక గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు కోరుతున్నారు.




## యుపిఐ చెల్లింపులపై చార్జీలను తక్షణమే రద్దు చేయాలి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:




కేంద్రంలోని మోదీ ప్రభుత్వం డిజిటల్ లావాదేవీల పేరుతో సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులపై ఛార్జీల భారం మోపడాన్ని నిరసిస్తూ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో నిజు!!ర్వంచిన ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ"భవిష్యత్తు అంతా డిజిటల్ మయం, క్యాష్‌లెస్ ఎకానమీ" అని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు విధించి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తోందని మండిపడ్డారు. రూ.2,000 వరకు వసూళ్లు లేవని చెబుతున్నప్పటికీ, అంతిమంగా అది ప్రజలు చిరు వ్యాపారులపై తీవ్ర ఆర్థిక భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఒకవైపు బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ, మరోవైపు సామాన్యులపై పన్నులు, ఛార్జీల పేరుతో భారం మోపడం దుర్మార్గమన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా నాయకుడు కంగాల కల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు కంగాల కన్నయ్య, కణితి జగ్గారావు, తెల్లం సత్యం, జుజ్జురి శ్రీనివాసరావు, కుమారస్వామి, మహేష్ పాల్గొన్నారు.

## ప్రజలపై భారాలను మోపడం అన్యాయం

దమ్మపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వమే ఇప్పుడు డిజిటల్ చెల్లింపులపై చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపడం అన్యాయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. రామకృష్ణ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ పెంచిన యూపీఐ చార్జీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే పేరుతో గత కొన్నేండ్లుగా యూపీఐ వ్యవస్థను దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం విస్తరింపచేసిందని తెలిపారు. నేడు మధ్యతరగతి ఉద్యోగి, రైతు నుంచి చిన్న వ్యాపారితో పాటు, మధ్యతరగతి కుటుంబాల నుంచి అసంఘటిత కార్మికుల వరకు కోట్లాది మంది తమ రోజువారీ చెల్లింపులకు యూపీఐపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజా వినియోగ వ్యవస్థలో చార్జీలు విధించడం సాధారణ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపడమేంటని ప్రశ్నించారు. చిన్న వ్యాపారులు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు, చిన్న దుకాణదారులు, స్వయం ఉపాది పొందుకున్న వారు, రైతులు, అసంఘటిత రంగ కార్మికులు యూపీఐ ద్వారా చెల్లింపులు స్వీకరించడం, చేయడం రోజువారీ జీవితంలో భాగంగా మారిందని తెలిపారు. ప్రజలను నగదు రహిత లావాదేవీల వైపు ప్రోత్సహించి, ఇప్పుడు అదే వ్యవస్థలో ఛార్జీలకు తలుపులు తెరవడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురారి రఘు, విక్రమ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## అంకంపాలెంలో ఉచిత మెడికల్ క్యాంప్

దమ్మపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



మండల పరిధిలోని అంకంపాలెంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌ను సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వైద్య సేవలను అందరూ వినియోగించాలని తెలిపారు. పట్వారీగూడెం పిహెచ్‌సి డాక్టర్ వెంకట ప్రకాష్ మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్య పరీక్షా శిబిరం ద్వారా వైద్య పరీక్షలు, మందులు ఉంచితంగా అందించడం జరుగుతుందనీ తెలిపారు. ప్రజల ఆరోగ్యమే మా లక్ష ్యం అని అందుకే ఇటువంటి వైద్య సేవలు ప్రజల వద్దకే వచ్చి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇటువంటి వైద్య సేవలను గిరిజన ప్రాంత ప్రజలు సద్వినియోగం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వాడే వెంకటరావు, నందిగాం గౌతం, సోయం ముత్యాలరావు, వైద్య సిబ్బంది ఊకె బద్రమ్మ, విజయలక్షి ్మ, ఆశాలు పద్మ, నాగమణి, పంచాయతీ కార్యదర్శి పృధ్వీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల రక్షణకై అక్టోబర్ 5న కలెక్టరేట్ వద్ద మహాధర్నా

దమ్మపేట, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ఆదివాసీ హక్కులు, చట్టాల రక్షణకై ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి ఆధ్వర్యంలో అక్టోబర్ 5న జిల్లా కలెక్టరేట్ వద్ద మహాధర్నా, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు శనివారం మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఐకాస ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ క్రమంలో నాయకులు మాట్లాడుతూ 1/70 చట్టంపై గిరిజజనేతరులు సుప్రింకోర్టులో వేసిన కేసుపై వెంటనే ప్రభుత్వం కౌంటర్ పిటీషన్ వేయాలని, జీవో నెంబర్ 3తో పాటు 29 జీవోలను కలిపి ప్రత్యేక చట్టం చేసి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**హెచ్ఎం ఉషారాణి**

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :




విద్యార్థుల చదువులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు టీ. ఉషారాణి అన్నారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువు, వారి ప్రగతి పై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, ఇంటి వద్ద కూడా కొంత సమయం చదువుకి కేటాయించాలని సూచించారు. ముఖ్యంగా వెనకబడిన విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని అర్థం కాని అంశాలను అడిగి తెలుసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలు పాఠశాలకు వెళ్లారా, ఏం చదివారు, హోంవర్క్ పూర్తి చేశారా, విషయాలను పరిశీలించాలని సూచించారు. పిల్లలను ప్రోత్సహిస్తూ చదువులపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు సహకరించాలని ఆమె కోరారు. విద్యార్థులు చదువుతోపాటు సమయపాలన, క్రమశిక్షణ, అలవర్చుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విద్యార్థి పేరెంటుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అత్తిలి శ్రీనివాసరావు, రామారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన వంశీని అభినందించిన గ్రామీణ వైద్యులు

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:



మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ పంచాయతీ గొల్లగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు పనిత మార్కు, నిర్మల దంపతుల కుమారుడు పనిత వంశీ ఇటీవల విడుదలైన నీట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభను కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. సీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్య కళాశాల, హైదరాబాదులో విద్యార్థి వంశీ వైద్య విద్యను అభ్యసించేందుకు ఎంబిబిఎస్ లో ప్రవేశం పొందిన విషయం తెలుసుకున్న మండల గ్రామీణ వైద్యులు వంశీని శనివారం శాలువాతో సత్కరించి, అభినందించారు. పేద కుటుంబంలో జన్మించిన విద్యార్థి తండ్రి మార్కు సాధారణ గ్రామీణ వైద్యునిగా జీవనం సాగిస్తూ, కుమారుడు వంశీని ఉన్నత విద్య చదివించేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు గడిదేసి ప్రేమ్ కుమార్, పూసాల శ్రీనివాసాచారి, జొన్నల రమేష్, ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# గిరిజన యువతకు న్యాయం చేయాలి

**గిరిజన ప్రాంతాల్లో పోలీస్ నియామకాల్లో**

**75 రిజర్వేషన్ అమలు చేయాలి**

వైరా టౌన్ సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)

గిరిజన ప్రాంతాల్లోని స్థానిక యువతకు పోలీస్ ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించేందుకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సహచర గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. గిరిజన ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్థానిక యువతకు



ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో పోలీస్ ఉద్యోగం అంటే కేవలం ఒక ఉద్యోగం కాదు. స్థానిక యువతకు భవిష్యత్తుకు భరోసా, వారి కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం, గిరిజన సమాజానికి ఆత్మవిశ్వాసం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడం ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు, పోలీస్ శాఖలో స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న యువతకు అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు. స్థానిక యువత పోలీస్ వ్యవస్థలో భాగస్వాములైతే ప్రజలకు పోలీసులకు మధ్య మరింత విశ్వాసపూర్వక సంబంధాలు ఏర్పడతాయని తెలిపారు. గతంలో గిరిజన ప్రాంతాల యువతకు ఎదురైన ఉద్యోగ అవకాశాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, 75 శాతం రిజర్వేషన్ అమలుకు అవసరమైన రాజ్యాంగ, చట్టపరమైన అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం, విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గిరిజన యువతకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజన యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించడం కోసం అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు.

## గణేష్‌కు కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

కారేపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గంగారం తండా గ్రామంలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు వినాయక మండపాన్ని సందర్శించి, . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల మోహన్ రావు, భూక్య నాగేశ్వరరావు, నందులాల్, అజ్మీరా చిట్టిబాబు, వస్రాం, శ్రీకాంత్, వంశీ కుమార్, అజయ్, సాయి కిరణ్, మంగీలాల్, భావసింగ్, సందీప్, ప్రవీణ్, శ్రీధర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నికకు ఏర్పాట్లు



వైరా సెప్టెంబర్ 19 (ప్రభాత వార్త):

వైరా మండలంలో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేసేందుకు శనివారం శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో నూతన మండల కమిటీని ఎన్నుకో నున్నారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి మాదిగలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇన్‌చార్జి కందికట్ల విజయ మాదిగ ముఖ్యఅతిథిగా, ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ విశిష్ట అతిథులుగా హాజరుకానున్నారు. వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి పగిడికత్తుల ఉదయ్య మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరగనుంది. మాదిగల హక్కుల కోసం ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆశయాల సాధనకు మాదిగలను ఐక్యంగా సంఘటితం చేస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టు, టై ల అందజేత



కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

గరిడేపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రామీణ వైద్యుడు, గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మండల ప్రధాన కార్యదర్శి లేతాకుల మహబూబ్ రెడ్డి అరుణ దంపతులు శనివారం గుర్తింపు కార్డులు, బెల్టు, టై లను పంపిణీ చేశారు. సర్పంచ్ ధరావత్ కంసేలి,ఎపిపిసి ఛైర్మన్ హచ్చిమి, హెచ్ఎం తోటమల్ల పవన్,మండ లయువ నేతలు బోడ రాజేష్, ధారావత్ ప్రసాద్ చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. కంసేలి, ఆర్ఎంపీ మహబూబ్ రెడ్డిని శాలువా కప్పి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతిని ధులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గ్రామస్తులతో మమేకమవు తూ పాఠశాల అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేసి ఆదర్శంగా నిలిచి ప్రగ తి పథంలో పయనిస్తున్న పాఠశాల హెచ్ఎం తోటమల్ల పవన్ ను యువ నేతలు బోడ రాజేష్ నాయక్, ధరావత్ ప్రసాద్ నాయక్ అభినందించారు ఈ కార్యక్రమంలో భట్టు రవీందర్,ఆశా కుమారి,తిరుమల దేవి , అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, వైద్య సిబ్బంది, పిల్లలు,వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ఏన్కూరు,సెప్టెంబర్ 19, ప్రభాత వార్త :

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని..మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్క రి బాధ్యత అని అధికారులు..ప్రజాప్రతినిధులు సూచించారు. ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణపై అవగాహన నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి..వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్..మాజీ ఎంపీ టీసీ మేడా ధర్మారావు..ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్.. ఉపాధ్యాయులు..విద్యార్థులు కలిసి వివిధ రకాల మొ క్కలను నాటారు. పర్యావరణంపై బాధ్యతాయుతమైన వైఖరిని పెంపొందించుకోవాలని సూ చించారు. భవిష్యత్ తరాల్లో పర్యావరణ బాధ్య తను పెంపొందించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణను తమ రోజువారీ బాధ్యతగా భావించినప్పు డే పచ్చదనం విస్తరించి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని మొక్కల సంరక్షణకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఇంటర్ అధికారి ప్రభుత్వ కళాశాల ఆకస్మిక తనిఖీ

వైరా సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)



ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీ రవి బాబు ఈరోజు వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది అధ్యాపకులు విద్యార్థులకు సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది వాటిని క్షుణంగా పరిశీలించి అన్నిటి పైన సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. అధ్యాపకుల్ని సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి విద్యార్థుల ను పరీక్షలు ప్రిపేర్ చేయాలని రిజల్ట్ సంతృప్తిగా ఉండాలని ఆదేశించడం జరిగింది కళాశాలలో అదనపు తరగతి గదులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకో వెళతానని హామీ ఇచ్చారు అనంతరం కళాశాలలో ఏక్ పేడ్ మాకే నామ్ భాగంగా కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో మొక్కల్ని నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యా కార్యాలయంలో ఏవో శ్రీకాంత్ గారు, కళాశాల ప్రిన్సిపాల్ నవీన జ్యోతి టీచింగ్ ,నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం



వైరా టౌన్ సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విఘ్నేశ్వరునికి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. . రాందాస్ నాయక్ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తూ వైరా నియోజకవర్గ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో భక్తిమయ వాతావరణంలో కొనసాగింది.

## పింఛన్ల వివరాలపై ఇంటింటి పరిశీలన

ఏన్కూరు,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త

:మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో శనివారం పింఛన్ల వివరాల పరిశీలన..విచారణ ప్రక్రియను అధికారులు చేపట్టారు. పంచాయతీ అధికారి షేక్ ఖాదర్ మియా..గ్రామ పంచాయతీ కార్యదర్శి అమల ఇంటింటికీ వెళ్లి వివరాలను పరిశీలించారు. పింఛన్ దా రుల వ్యక్తిగత వివరాలతో పాటు పింఛన్‌కు సంబంధించిన ధ్రువపత్రాలు..ఇతర అవసరమైన సమాచారాన్ని అధి కారులు పరిశీలించి నమోదు చేసుకు న్నారు. రికార్డులతో వివరాలను సరిపోల్చి విచారణ ప్రక్రియను కొనసాగిం చారు. రు.పింఛన్‌దారులు అధికారులకు అందించి విచారణకు సహకరించారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షిద్దాం



కారేపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించడంతోపాటు భావితరాలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చే పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఎంపీడీవో పద్మ మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ప్రధానోపాధ్యాయులు అన్నారు అమ్మ పేరుతో మొక్కను నాటుదాం" జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులతో కలిసి అధికారులు మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటడమే కాకుండా, దానిని క్రమం తప్పకుండా సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని సూచించారు. విద్యార్థులతో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.నా అమ్మను ఎంతగా ప్రేమిస్తానో, ప్రకృతిని కూడా అంతే ప్రేమిస్తాను.నా అమ్మ పేరుతో నాటిన ఈ మొక్కను జాగ్రత్తగా పెంచుతాను.నీటిని వృథా చేయను. చెట్లను కాపాడుతాను.పచ్చదనాన్ని పెంచుతాను.ఆరోగ్యకరమైన పచ్చని భవిష్యత్తు కోసం నా వంతు బాధ్యతను నిర్వర్తిస్తాను.ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటడం ద్వారా అమ్మకు గౌరవం ఇవ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా నేర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్, వీర ప్రతాప్ టోనీ , కారేపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఏపీవో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహ్రూ ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్యం చేయించుకున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసుతో నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 136 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం స్థానిక మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదల వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చెప్పారు.



అర్హులందరికీ సంక్షేమ ఫలాలు, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తవుతుందని ఆయన చెప్పారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ పంటలు సాగు చేపట్టిన రైతులకు ఇబ్బందులు కలగకుండా పాలేరు రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, జేర్రిపోతుల అంజనీ, రాయపూడి రోహిత్, కడియాల నరేష్, అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ, రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు, బోదుల బండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజనంపై కరువైన పర్యవేక్షణ

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 19.**

మండలంలోని నలభై గ్రామ పంచాయతీ లల్లో ఉన్నటువంటి ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థినీ , విద్యార్థులు దృఢంగా , ఆరోగ్యంగా ఉండి మంచిగా చదువుకోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని ఉదయం అల్పాహారం , మధ్యాహ్నం భోజనం లో గుడ్డు , పప్పు కూరగాయలతో పెట్టి వారానికి మూడు గుడ్లు వేయవలసి ఉండగా పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం వండి పెట్టేవారు గుడ్లు దొరకటం లేదని కూరగాయలు గుడ్లు పప్పులు అధిక రేట్లు పెరిగాయని పిల్లలకు మధ్యాహ్న భోజనములో కొంత కోత విధిస్తూ నీళ్ళ చారు ఏదో ఒక రకమైన కూరతో పిల్లలకు సరిపెడుతున్నారని ఎవరైనా ధైర్యం చేసి పిల్లలు అడిగితే మీకేం తెలుసు ఇంకోసారి పెడతాంలే ఇంతటితో సరిపెట్టుకోండని పిల్లలు



మాట్లాడకుండా నవధానం చెబుతున్న వైనం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ , విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసి ఈ విష యాలన్నీ ఎవరికి చెప్పాలో తోయక నోరు మూ సుకొని ఉంటున్నామని పిల్లల తల్లిదండ్రు లు వాపోతున్నారు. మండల విద్యాశాఖ అధికారి కానీ ఆపై అధికారులు కానీ స్పెషల్ అధికారులుకానీ ఎవరైనా కనీసం ప్రతి పదిహేను రోజులకు ఒక్కసారైనా పర్యవేక్షించడం జరిగితే పిల్లలకు సరైన పౌష్టిక ఆహారం అందుతుందని , కానీ పై అధికారులు ఎవరూ పట్టించుకోకుండా సమస్య ఇక్కడ ఉన్నదని తెలిస్తేనే తప్ప సహజ సిద్ధంగా పర్యవేక్షణ కరువైందని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వారి గోడు వెళ్ళవచ్చు కుంటున్నామని, ప్రభుత్వం పిల్లలకు ఓపక్క కార్పొరేట్ స్కూల్లకు దీటుగా విద్యను అందిస్తున్నామని చెప్పున్నారు కానీ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో పై అధికారుల తనిఖీలు శూన్యంగా ఉన్నాయని దాని వలన పిల్లలకు అన్యాయం జరుగుతుందని, మండల అధికారులు దృష్టిలో ఉంచుకొని ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ఏదో ఒక స్కూలు లోకి వెళ్ళి పర్యవేక్షించాలని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదిలానే జరిగితే మా పిల్లలు పౌష్టికాహారం లోపం వలన ఉన్న చదువులు పోయి ఆరోగ్యరీత్యా అనారోగ్యానికి గురవుతారని మా యొక్క ఆవేదన అర్థం చేసుకోవాలని వారు తెలియజేస్తున్నామన్నారు ఇదంతా ఒక ఎత్తుఐతే స్వయానా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం లో పాఠశాలల్లో పర్యవేక్షణ లేకపోవడం అనేది అధికారుల పనితీరు ఎలా ఉన్నదన్నది నిదర్శనాత్మకం గా చూపిస్తున్నాయి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే లాగానే ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ప్రతి పాఠశాలను అధికారులు సందర్శించే విధంగా చూడాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు .

# పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా శీలం ఆంజనేయులు

**కూసుమంచి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త ) :** పీఆర్టీయూ-టీఎస్ కూసుమంచి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూసుమంచిలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా శీలం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ఎం. సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా ఏ. లక్ష్మీనారాయణ, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా సీహెచ్. కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా బి. పాపారావు, సీహెచ్. మురళీమోహన్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పి. విజయరూపిణి ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బి. ఉపేందర్‌రావు, డి. నాగేశ్వరరావు, మహిళా




కార్యదర్శులుగా బి. చైతన్య రవళి, కే. వాణి, జె. సునీత, షబానా బేగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమపై విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న పీఆర్టీయూ కూసుమంచి మండల కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సభ్యులందరినీ సమన్వయం చేసుకుని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, సంఘ ఐక్యతకు ప్రాధాన్యమిస్తూ నిరంతరం పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ-టీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు, పీఆర్టీయూ మాసపత్రిక ఎడిటోరియల్ సభ్యులు జి. వెంకటరమణ, రాష్ట్ర బాధ్యులు కే. రాజశేఖర్, మల్లికార్జున్, సోమయ్య, అనంత్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, సర్వర్ మియా, ఈర్ల కృష్ణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పీఆర్టీయూ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ కోసం ఒక మొక్క జాతర

**నేలకొండపల్లి, ప్రభాతవార్త:** అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం శనివారం వివిధ గ్రామాలలో జాతర గా సాగింది. మండలం లోని 32 గ్రామ పంచాయతీలకు గాను, 4 కాంప్లెక్స్ లో 65 పాఠశాలలో, 4997 మంది విద్యార్థులతో ఒక్కో మొక్కను నాటించారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. రాయగూడెం లో సర్పంచ్ బోయిన వేణు. ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా ఆందోళన



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** వ్యవసాయానికి నిరంతరాయంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం కొత్త కొత్తూరు గ్రామం లోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. అంతకుముందు ఖమ్మం కోదాడ రహదారి పై వారు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.అకాల విద్యుత్ కోతల పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని వారు నినాదాలు చేశారు. అనంతరం, విద్యుత్ ఏఈ జి.రవికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల బిజేపీ నాయకులు బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞాన రత్నం, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు, ఏపూరి సత్యనారాయణ, మూడు రమేష్, కొమరపులి స్వామి దాసు, కాలింగ్ వెంకటేశ్వర్లు, కాలింగ వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ఆందోళనకు వైయస్సార్సీపి మండల ఉపాధ్యక్షులు కే. మల్లికార్జున్ మద్దతు తెలిపారు.

## ఘనంగా మహా అన్నదానం ప్రారంభం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం నేలకొండపల్లి లోని గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద, శ్రీరామ్ ఫైనాన్స్ పక్క వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి



ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, మైసా శంకర్ దుర్గ, జెర్రీపోతుల సత్యనారాయణ, జర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, పసుపులేటి శ్రీలత, పసుపులేటి ఉపేందర్, కడియాల నరేష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, గణేష్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్‌లో ఆకట్టుకున్న సిల్వర్ జూబ్లీ వేడుకలు



## ఘనంగా హార్వెస్ట్ క్లాస్ సాథీ అవార్డు ప్రదానోత్సవం

### ముఖ్యఅతిథులుగా హాజరైన క్లాస్ సాదీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్ ఎం పి రామసహాయం రఘురాంరెడ్డి

ఖమ్మం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త

హార్వెస్ట్ విద్యాసంస్థ తన 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలు అద్భుతమైన ప్రస్థానాన్ని ఘనంగా నిర్వహించారు. క్లాస్ సాథీ ఛాంపియన్షిప్ 2026 యొక్క బృహత్ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షి ణ కొరియా నుండి క్లాస్ సాథీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి , క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె. నాగమణి హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ షిరవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దక్షి ణ కొరియా నుండి వచ్చిన క్లాస్ సాథీ సి.ఈ.ఓ. పంకజ్ అగర్వాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు నూతన విద్యారంగ వ్యవస్థలో మేథస్సు ను అభివృద్ధి చేసుకునే అవసరం ఉందని, తదనుగుణంగా తమచే రూపుదిద్దబడిన క్లాస్ సాథీ యాప్ ద్వారా పిల్లలలో పాఠ్యాంశాలకు సంబంధించిన క్విజ్ను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా పాఠశాలలకు అందు బాటులో ఉంచామన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థల వారు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని పాఠశాలల కంటే క్లాస్ సాథీ యాప్ ను సమర్థవంతంగా ఉపయోగించుకొని 24,718 పాయింట్లు సాధించి దేశంలో హార్వెస్ట్ స్కూల్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం తమకు ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. భవిష్యత్లో మరింత ఉన్నతంగా యాప్ ను ఉపయోగించు కొని విద్యార్థులు రాణించాలని కోరారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని, మెట్రోపాలిటన్ నగరాలలో లభించే విద్యను ఖమ్మం పట్టణానికి చేరువయ్యేలా చేసిన హార్వెస్ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. అతితక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను ఖమ్మం జిల్లా విద్యార్థినీ విద్యార్థులకు అందించడం సంతోషకరమన్నారు. భవిష్యత్లో మరింత ఉ న్నతమైనటువంటి భావితరాల్ని దేశానికి అందించాలని వారు కోరారు. పాఠశాల కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ, హార్వెస్ట్ పాఠశాల 25 నరౌ గా బాల్యాన్ని ఆనందంగా, బోధనను వత్తిడిలేకుండా పిల్లలకు అందించటంలో తనదైన ముద్రను వేసిందన్నారు. ఇది కేవలం నుదీర్ఘకాలానికి సంబంధించినది కాదనీ 25 వసంతాల పరిమళభరిత ప్రయాణమనీ



అన్నారు. 25 సంవత్సరాల గతం గర్వంగానూ, మరింత బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి రెడ్డి మాట్లాడుతూ, సిల్వర్ జూబ్లీ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నామనీ అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లలో కూడా ఇటువంటి వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గత 25 సం++ హార్వెస్ట్ పురోభివృద్ధిలో భాగస్వాములైన ఉపాధ్యాయుల్నితల్లిదండ్రులను అభినందించారు. అనంతరం తమ విద్యార్థినీ విద్యార్థులు నిర్వహి ంచిన మ్యూజికల్ బ్యాండ్, నృత్యప్రదర్శనలు సాయంత్రం అతిథులను ఆహ్లాదింపజేసింది. విచ్చేసిన ముఖ్యఅతిథులు, యాజమాన్యం చేతుల మీదుగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీ విద్యార్థులు అవార్డులను, ప్రశంసాపత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలైన టెండర్రూట్స్ స్ట్రింగ్స్, సెడార్వ్యాలీ పిన్సిపల్స్, అకడమిక్ ఇంచార్జు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఎడ్ కళాశాల పరిశుభ్రతపై సబ్ కలెక్టర్ దృష్టి

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

భద్రాచలం, సెప్టెంబరు 19(ప్రభాతవార్త)



విద్యార్థినులకు చదువుతోపాటు ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. డీఎడ్ కళాశాలలో పరిశుభ్రత పరిస్థి తులపై శనివారం ప్రిన్సిపాల్ భవానితో ఫోన్ లో ఆరా తీశారు. ఇటీవల కళాశాలను సందర్శించి నప్పుడు విద్యార్థి నులు, ప్రిన్సిపాల్ తెలిపిన సమస్యలపై చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పంపించి కళాశాల పరిసరాలను శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. తరగతి గదులు, కంప్యూ టర్ ల్యాబ్‌ల ను కూడా కళాశాల సిబ్బందితో శుభ్రం చేయించినట్లు తెలిపా రు. విద్యార్థి నులకు మెనూ ప్రకారం సమయానికి ఆహారం అందించాలని సూచించారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వంటగది శుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. వంటగదిని ప్రతిరోజూ శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యానికి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పరిశుభ్రతను పర్యవేక్షించాలని తెలిపారు. కళాశాల ఆవరణలో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట కుంటలతో అదనపు ఆదాయం రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## జెడ్పీ సీఈవో నాగలక్ష్మి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

పంట కుంటల ఏర్పాటుతో సాగునీటి సమస్యను అధిగమించడంతో పాటు రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని జెడ్పీ సీఈవో నాగలక్ష్మి సూచించారు. శనివారం సుజాతనగర్ మండలం గరీంపేట పంచాయతీ లక్ష్మీపురం తండా హ్యాబిటేషన్‌లో వీఎంజీ రామ్‌జీ కింద చేపడుతున్న పంట కుంట నిర్మాణ పనులను ఆమె ఎంపీడీవో భారతి తో కలిసి పరిశీలించారు. కూలీలతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పంట కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, రైతులు వీటి నిర్మాణానికి ముందుకు రావాలని నాగలక్ష్మి సూచించారు. కుంటల చుట్టూ ఉన్న మట్టిపై కూరగాయలు, మొక్కలు పెంచుకోవడంతో పాటు నాటుకోళ్ల పెంపకం, కుంటల్లో చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. పనులు జరుగుతున్న తీరుపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దివ్యతేజ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి రోహిణి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# గుడుంబా, గంజాయి నియంత్రణపై ప్రత్యేక దృష్టి

## కొత్తగూడెం ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఉన్నతాధికారులు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

గుడుంబా తయారీ, విక్రయాలు, గంజాయి రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని ఖమ్మం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి సూచించారు. శనివారం కొత్తగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను అసిస్టెంట్ కమిషనర్ కిషన్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావుతో కలిసి ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లో క్రైమ్ కంట్రోలింగ్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. గుడుంబా తయారీ, విక్రయాలపై నిఘా పెంచడంతో పాటు గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల పరిస్థితిని పరిశీలించి, వాటిపై తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఇప్పటి వరకు 15 గుడుంబా, బెల్లం కేసులు, 5 అనధికార మద్యం కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేసుల్లో 18 మందిని అరెస్టు చేయగా, మరో 17 మందిని బైండోవర్ చేశారు. కేసుల్లో 39 లీటర్ల గుడుంబా, 440 కిలోల బెల్లం, 25 కిలోల పట్టిక, 8.28 లీటర్ల ఐఎంఎల్, 220 లీటర్ల బెల్లం ఊట స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. నాటు సారా కేసుల్లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష జరిమానా విధించగా, ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. నాటు సారా విక్రయాలు, గంజాయి రవాణా, నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలపై సమాచారం తెలిసిన వారు 94404 24221, 94414 13287, 87126 58851 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# ఎల్‌నినో వేళ.. పొద్దుతిరుగుడు సాగు

## 250 మంది గిరిజన రైతులకు హైబ్రిడ్ విత్తనాల పంపిణీ

కొత్తగూడెం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :

ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా పొద్దుతిరుగుడు సాగు చేపట్టి రైతులు లాభాలు పొందాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), హైదరాబాద్‌లోని ఐసీఏఆర్–ఐఐఓఆర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కేవీకే ప్రాంగణంలో కిసాన్ మేళా, పొద్దుతిరుగుడు హైబ్రిడ్ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఏఆర్ఎస్ వరంగల్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం. శ్రీధర్ మాట్లాడుతూ... వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఐసీఏఆర్–ఐఐఓఆర్ శాస్త్రవేత్తలు డా. జి. సురేష్, డా. జి.డి. సతీష్‌కుమార్, డా. హెచ్.పీ. మీనా పొద్దుతిరుగుడు సాగులో కలుపు, పోషకాలు, నీటి యాజమాన్యం, అధిక దిగుబడి రకాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు మాట్లాడుతూ... రైతుల ఆదాయాన్ని పెంచే ప్రత్యామ్నాయ




పంటలు, ఆధునిక సాంకేతికతలను అవలంబించాలని సూచించారు. సుజాతనగర్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ జి. సునీల్‌కుమార్ పంట రుణాలు, వ్యవసాయ రుణ సదుపాయాలపై వివరించారు. కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 300 మంది రైతులు హాజరయ్యారు. ఐసీఏఆర్–ఐఐఓఆర్ గిరిజన ఉప ప్రణాళికలో భాగంగా 250 మంది రైతులకు మెరుగైన పొద్దుతిరుగుడు హైబ్రిడ్ విత్తనాలను పంపిణీ చేశారు. కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డా. టి. భరత్, ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డా. ఎస్. ఓం ప్రకాష్, రావెప్ విద్యార్థులు, ఎఫ్‌పీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొక్కే..మనిషికి రక్ష !చెట్టు ఉంటేనే..భవిష్యత్తు భద్రం

**!ప్రకృతిని కాపాడితేనే..మనుగడకు భరోసా.చెట్లే మనకు శ్రీరామరక్ష.. ప్రతి మొక్క భవిష్యత్తుకు ఊపిరి. తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం ప్రిన్సిపాల్ వేము రాజు.**

ఏన్కూరు,సెప్టెంబర్ 19, ప్రభాత వార్త :

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఏన్కూరు గురుకుల బాలుర వి ద్యాలయం ప్రిన్సిపాల్ వేము రాజు అన్నారు. మండల కేంద్రమైన ఏన్కూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయంలో శుక్రవారం "ఎక్సలెన్స్ ఫర్ మిషన్ లైఫ్" లో భాగంగా.."ఏక్ పేడ్ మా కే నామ్"కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులతో కలిసి విద్యాలయం ఆవరణలో వివిధ రకాల మొక్కలను వేము రాజు నాటి మొక్కలకు నీ ళ్లు పోశారు.ఈ సందర్భంగా విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు వేము రాజు మాట్లాడుతూ.."మొక్కలు నాటడం మాత్రమే కాదు..వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆయన అన్నారు.చెట్లు పెంచడం ద్వారా.. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంతో పాటు భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి..ఆరోగ్యకరమైన వా తావరణాన్ని అందించవచ్చు అని ఆయన అన్నారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అ



న్నారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు.ప్రస్తుత పరిస్థి తుల్లో చెట్ల సంఖ్య తగ్గిపోవడం వల్ల వాతావరణంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆయన పేర్కొ న్నారు.చెట్లను విరివిగా పెంచకపోతే భవిష్యత్‌లో మానవ మనుగడకే ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపా రు.ప్రతి విద్యార్థి మొక్కను నాటడమే కాకుండా..దానిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని ఆయన అన్నారు.మొ క్కల పెంపకం.. పరిశుభ్రత..నీటి సంరక్షణ..ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో సేవా భావం సామాజిక బాధ్యత.. నైతిక విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యాలయం ఆవర ణలో నాటిన మొక్కలను నిరంతరం సంరక్షించి వాటి ఎదుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించా రు.ప్రకృతి సంతుల్యతను..కాపాడడంలో చెట్లు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.మొక్కలు నాటడం..వా టిని సంరక్షించడం..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం..ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై ప్రతి ఒ క్కరూ చైతన్యంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. నేడు భూమిపై నెలకొని ఉన్న వాతావరణ కాలుష్యం నివారించాలంటే మొక్కలు నాటడమే సరైన మార్గమని ఆయన అన్నారు.మొక్కలు నాటుట ప్రతి మనిషి జీవితం లో ఒక భాగం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ శ్రీదేవి,ఏటీపీ సునీ ల్, ఉపాధ్యాయులు, కుటుంబరావు,రవికుమార్,శివకుమార్,హిమాం,కృష్ణమాచారి,శ్రీనివాసరెడ్డి,సన్నీ,చైతన్య,స్వ ప్న, మోనిక,లక్ష్మి,విజయ కుమారి,నరసింహారావు, శ్రీనివాసరావు,విశ్వేశ్వరరావు,పాషా,కృష్ణ,విద్యార్థు లు,తదితరు లు పాల్గొన్నారు.

## బండారు దత్తాత్రేయను కలిసిన డాక్టర్ భట్టు

కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :

హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్, బీజేపీ సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయను భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావు వారి స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యంగా హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకులు, పార్టీ కోసం కష్టపడుతున్న యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు దత్తాత్రేయ దృష్టికి తీసుకెళ్లారు.ఈ అంశాలపై దత్తాత్రేయ సానుకూలంగా స్పందించి, రాష్ట్ర, కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లే దిశగా మార్గదర్శనం చేస్తామని చెప్పడం పట్ల డాక్టర్ భట్టు నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.సానుకూలంగా స్పందించి, ప్రోత్సాహాన్ని అందించిన దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దత్తాత్రేయ కు పుష్పగుచ్ఛం అందించి



శాలువాతో సత్కరించారు."సీనియర్ల అనుభవం.. యువతకు ప్రోత్సాహం.. బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు బలమైన నాయకత్వానికి ఇవే బాటలు" అని డాక్టర్ భట్టు నాగేశ్వరరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

**ఏన్కూరు గురుకుల పాఠశాలలో అకాడమిక్ గైడెన్స్ అధికారి పరిశీలన.**

ఏన్కూరు,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

విద్యార్థుల సురక్షితమైన విద్యాభ్యాసానికి..వారి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అకా డమిక్ గైడెన్స్ అధికారి బీ.శ్రీనివాస్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశా ల..కళాశాలను అకాడమిక్ గైడెన్స్ అధికారి బీ.శ్రీనివాస్..సీనియర్ అసిస్టెంట్ కార్తీక్ సాయి శుక్రవారం సందర్శించా రు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు..మౌలిక వసతులు..భద్రతా ఏర్పాట్లను అధికారు లు పరిశీలించారు.తరగతి గదుల్లోకి వెళ్లిన అధికారులు విద్యార్థులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన..తరగతుల నిర్వహణ..పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి..సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధా న్యం ఇస్తోందని అధికారులు తెలిపారు.నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వాతావరణం..అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వసతి..భోజన సదుపాయాల పరిశీలన :డార్మెంటరీలు..బెడ్లు..ఫ్యాన్లు..విద్యుత్ బల్బులు..డైనింగ్ హాల్..తాగునీరు..పారిశుద్ధ్య వసతులను అధికారులు పరిశీలించారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయం పై ఉపాధ్యాయులతో చర్చించారు.విద్యార్థులకు భోజనం..వసతి..విద్యుత్..తాగునీరు తదితర అంశాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు.పాఠశాల..డార్మెంటరీల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ట్రాన్స్‌ఫార్మర్ తరలింపుపై చర్చ :పాఠశాల భవనాలు..డార్మెంటరీలకు సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు ప్రత్యేకంగా పరిశీలిం చారు.విద్యార్థులు రాకపోకలు సాగించే ప్రాంతానికి సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో భద్రతాపరమైన సమస్య లు తలెత్తే



అవకాశం ఉందని గుర్తించారు.విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యార్థులకు దూరంగా..సురక్షిత ప్రదేశానికి తరలించే విషయంపై సం బంధిత విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యా ప్రగతిపై సమీక్ష :విద్యార్థుల విద్యా ప్రగతి..హాజరు శాతం..తరగతుల నిర్వహణ..వసతి..భోజన సౌకర్యాలు తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయుడు..ఉపాధ్యాయులతో అధికారులు సమీక్షించారు.విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్ల క్ష్యానికి తావులేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన..ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తె లిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేము రాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం భావితరాలకు ఎంతో భవిష్యత్తు



వైరా సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం మండలం గరికపాడు జడ్పిహెచ్ఎస్ ప్రైమరీ స్కూల్ నందు మొక్కలు నాటే కార్యక్రమాలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ శ్రీమతి లక్కిరెడ్డి నాగలక్ష్మి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంద తరాలకు ఆదర్శంగా ఉండేలా ప్రతి ఒక్కరు కూడా చెట్లు పెంచి పర్యావరణ పొల్యూషన్ నివారించి స్వచ్ఛమైన వాతావరణ హలో ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాస్టర్ రమేష్ ప్రైమరీ స్కూల్ సరస్వతి మేడం మరియు గ్రామస్తులు మాతంగి రాంబాబు స్కూల్ స్టాప్ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే రామదాసు



వైరా సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో వనమహోత్సవ ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొనిమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాప చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఏఎంసీ చైర్మన్ బోళ్ళ గంగారావు, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీతారాములు, మిట్టపల్లి నాగి, రాంపూడి రోశయ్య, దార్నా రాజశేఖర్, పణితి శ్రీనివాసరావు, వీరయ్య, జాలాది రామకృష్ణ, తోటకూర శ్రీకాంత్, ఖాన్ పార్టీ సత్యనారాయణతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆపన్నహస్తం

కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



ఆపద సమయంలో స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. ముచ్చర్ల-జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు అదే బ్యాచ్‌కు చెందిన సఫియా భర్త నాగుల్ మీరా ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆమె కుటుంబం కష్టాల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న సఫియా పాత క్లాస్‌మేట్స్ స్పందించి, తమ స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా క్లాస్‌మేట్స్ అందరూ కలిసి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని సఫియా కుటుంబానికి అందజేశారు. మిత్రులు మాట్లాడుతూ.. స్నేహితురాలి కుటుంబం ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు.ఎన్నేళ్లు గడిచినా తమ మధ్య ఉన్న స్నేహబంధం అలాగే కొనసాగుతోందని, కష్టసమయంలో ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ . నాగరాజు, సిహెచ్ తిరుమలరావు, ఏ . నాగరాజు, జి .సతీష్, హరీష్, సంతోషి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ కొలువులో.. గణనాథుడి కొలువు!

**కొత్తగూడెం డీఎస్పీ**
**కార్యాలయంలో తొలిసారి**
**వినాయక ప్రతిష్ఠాపన**
**నిమజ్జన వేళ అన్నదానం**

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



నిత్యం విధుల్లో నిమగ్నమై ప్రజల భద్రత కోసం పనిచేసే పోలీసుల కార్యాలయంలో భక్తి సందడి నెలకొంది. కొత్తగూడెం డీఎస్పీ కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా గణనాథుడిని ప్రతిష్ఠించి వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టి భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించారు. శనివారం నిమజ్జనాన్ని పురస్కరించుకుని డీఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. విధి నిర్వహణతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమంలోనూ పోలీసులు భాగస్వాములు కావడం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ... వినాయక చవితి వేడుకలను ప్రజలంతా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. తొలిసారి డీఎస్పీ కార్యాలయంలో గణనాథుడి ప్రతిష్ఠాపనతో ప్రారంభమైన వేడుకలు.. నిమజ్జనం, అన్నదానంతో ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో సీఐలు వన్ టౌన్ కరుణాకర్, 3 టౌన్ ఇంద్రసేనారెడ్డి, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు , జూలూరుపాడు సిఐ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాకారుల ఎంపికలు

**బాల బాలికలు క్రీడ స్పూర్తిని కల్గిండాలి**
**ఎస్సై విజయసింహారెడ్డి**
**క్రీడలతో శారీరక దృఢత్వం ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్**

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త):



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జిఎఫ్)ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఆటలు పోటీలను మండలంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల్లో శనివారం నిర్వహించారు. పాఠశాలల స్థాయి 70 వ క్రీడ పోటీలను విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్. సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి ప్రారంభించారు. క్రీడల పోటీల కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులను పలువురు ఉపాధ్యాయులుతో కలిసి అధికారులు శాలువాలతో సత్కరించారు. 14 సంవత్సరాలు. 17 సంవత్సరాల వయసులోపు (అండర్ 14,అండర్ 17)క్రీడాకారులకు ఖోఖో.కబడ్డీ.వాలీబాలు మొదలైన ఆటల్లో పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించారు.క్రీడా పోటీల సందర్భంగా ఎస్సై విజయసింహారెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడా స్పూర్తిని పెంపొందించుకోవాలన్నారు. ఆటల వల్ల ఆత్మవిశ్వాసం,మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వంమైతుందని. క్రీడ పోటీల ద్వారా ఎంపికైన క్రీడాకారులను త్వరలో జరిగే జోనల్ పోటీలకు పంపడం జరుగుతుందని. విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల లప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణారావు. పిడి.పిఈటీలు.క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## గణనాథుని దీవెనలే మనందరికీ మార్గదర్శకం

**పాల్వంచలో పలు ప్రాంతాల్లో అన్నదానం**
**పాల్గొన్న కొత్వాల దంపతులు**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:



గణనాథుని ఆశీస్సులు సకల మానవాళికి మార్గదర్శకమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని రజకవీధి, అయ్యప్పనగర్, సబ్స్టేషన్ ఏరియా, బొల్లోరిగూడెం, రాంనగర్ ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొన్నారు. అలాగే శుక్రవారం రాత్రి బాపూజీనగర్లో కాపు సంఘం ఆధ్వర్యంలో, హైస్కూల్ రోడ్డులో ఏకదంత ఆధ్వర్యంలో సుమారు రూ.1.50 కోట్ల కరెన్సీ నోట్లతో అలంకరించిన లక్ష్మీ గణపతి మండపాలను కొత్వాల దంపతులు సందర్శించి నిర్వాహకులను అభినందించారు. గణనాథుని పూజిస్తే సకల శుభాలు కలగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమాల్లో నాయకులు యర్రంశెట్టి ముత్యయ్య, కొండం వెంకన్నగౌడ్, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్, అన్వర్, సురేష్, బెతంశెట్టి విజయ్, వెంకట్, బబ్లూ, పిలక రమేష్, బూసి శ్రీను, శంకర్రావు, శోభన్బాబు తదితరులు పాల్గొన్నారు.



## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలను వెంటనే ఎత్తివేయాలి

పాల్వంచ,సెప్టెంబర్ 19,ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వం యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్) ఆధారిత లావాదేవీలపై ప్రతిపాదించిన ఛార్జీలు,మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకుడు కల్లూరి కిషోర్ డిమాండ్ చేశారు.పాల్వంచలోని టీయూసీఐ పట్టణ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూపీఐ దేశంలో డిజిటల్ చెల్లింపులకు ప్రధాన వేదికగా మారిందని, సాధారణ ప్రజలకు ఉచిత సేవగా కొనసాగుతున్న ఈ విధానంపై ఛార్జీలు విధించడం ప్రజలపై అదనపు భారం మోపినట్లేనని అన్నారు.వాణిజ్య సంస్థలపై విధించే ఛార్జీలను చివరికి వినియోగదారుల నుంచే వసూలు చేసే అవకాశం ఉందని, దీనివల్ల దేశ ప్రజలపై వేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ విధానం కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని ఆరోపించారు.ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో డిజిటల్ లావాదేవీలపై కూడా భారం మోపడం సమంజసం కాదన్నారు.యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదిత ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ పాల్వంచ పట్టణ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్,వేల్పుల రమేష్,కుంజా భాస్కర్,శ్రీహరి,పుల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతులు లేవు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 19)



దుమ్ముగూడెం మండలంలోని గ్రామాల ప్రజలు గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం మండపాలలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాలను భద్రాచలంకు తరలించి నిమజ్జన ఏర్పాటు చేసుకోవాలని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు పర్ణశాల వద్ద గోదావరి నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ప్రభుత్వ అధికారుల అనుమతులు లేవని ఈ విషయాన్ని గమనించి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను నిమజ్జనం కోసం భద్రాచలం కు తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రజలు గణేష్ ఉత్సవ కమిటీలు అధికారుల సూచనలను పాటించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏజెన్సీ లో బహుళ వ్యాపార సముదాయ నిర్మాణాలు నిలిపివేయాలి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 19)



దుమ్ముగూడెం మండలంలోని చెరుపల్లి గ్రామంలో నిర్మిస్తున్న వ్యాపార సముదాయ నిర్మాణాలను నిలిపివేయాలని ఆదివాసి జేఏసీ సంఘంనాయకులు డిమాండ్ చేశారు శనివారం చెరుపల్లి గ్రామంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి నిర్మాణాలు చేపడుతున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ అధికారులు నిర్మాణాలపై నోటీసులు జారీ చేసినా అందుకు స్పందించకుండా నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు చెరుపల్లి గ్రామంలో నిర్మిస్తున్న వ్యాపార సముదాయ భవన నిర్మాణాన్ని అధికారులు నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొమరం దామోదర్ రావు కుంజ శ్రీనివాసరావు వర్స ముద్దరాజు కోయ నర్సాపురం సర్పంచ్ అర్జున్కొత్తపల్లి సర్పంచ్ ఉప సర్పంచ్ ఆదివాసీ యువనాయకులు రేసు విజయ్ తెల్లం రామకృష్ణ తెల్లం రాజేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొనారు

## మెడిసిన్ సీటు సాధించిన రోకటి సుష్మకు అభినందనలు శెట్టి

ఖమ్మం అర్బన్,సెప్టెంబర్ 19 (ప్రభాత వార్త)



మెడిసిన్ సీటు సాధించిన రోకటి సుష్మకు మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు శెట్టి రంగారావు అభినందనలు తెలిపారు.జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన రోకటి రమేష్ ప్రమీల చిన్న కూతురు ఏం బి బి ఎస్ సీటు సాధించిన సందర్భంగా రోకటి సుష్మకు శనివారం ఖమ్మం రాపర్తి క్యాంప్ ఆఫీస్ నందు ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలుపుతూ ఆర్థిక సహకారం అందించిన మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన్ రావు, కార్యదర్శి కనెశెట్టి నర్సయ్య, జిల్లా కోశాధికారి మదారి పూర్ణ చందర్ రావు, సీనియర్ నాయకులు కాపు జేఏసీ చందు జనార్దన్, డాక్టర్ గడల శ్రీనివాసరావు,తీగల విజయ్, రాపర్తి శరత్ కుమార్,డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, ముత్యం ఉప్పలరావు, సముద్రాల శ్రీనివాసరావు, జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్,సూరపనేని బాబూరావు, గంగిశెట్టి శ్రీనివాస్,సి హెచ్ విప్లవ కుమార్, పసుపులేటి నాగేశ్వరరావు, బైరిశెట్టి శ్రీనివాసరావు, తాళ్లూరి సోమయ్య, రామిశెట్టి సత్యనారాయణ, వెంపటి నాగేశ్వరరావు నాయుడు , రాపర్తి అరవింద్,రంగిశెట్టి వరుణ్,కాసం వినయ్ మరియు జి శ్రీదేవి తదితరులు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మంచిగా చదువుకుని మంచి డాక్టర్ గా రాణించాలని కష్టపడి చదివించిన తల్లి తండ్రులుకు కూడా ఈ సందర్భంగా సన్మానం చేసి అభినందనలు తెలియచేయడం జరిగింది

# ప్రజా ఉద్యమాల చరిత్రలో కుర్నవల్లి గ్రామానికి విశిష్ట స్థానం

## వారోత్సవ సభలో "నున్నా నాగేశ్వరరావు"

**తల్లాడ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**




నిజాం పాలనలో వెట్టిచాకిరితో నలిగిపోతూ, దేశ్‌ముఖ్‌లు, జమీందార్ల దోపిడీలో మగ్గిపోతున్న సమయంలో తెలంగాణ రైతుల గుండెల్లోంచి పుట్టిన చారిత్రక ఉద్యమ గాథే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో బొడ్రాయి సెంటర్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామి వహించిన కుర్నవల్లి గ్రామంలో రైతులు పంచకట్టుతో గ్రామములో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాన్య జనం తమ వ్యవసాయ పనిముట్లను ఆయుధాలుగా మార్చి, గెరిల్లా దళాలుగా ఏర్పడి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచుకున్న ఉద్వేగభరిత ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం అన్నారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల చరిత్రలో "సెప్టెంబర్ 17 ఒక మహోజ్వల ఘట్టం అని దానికి నేడు విమోచనమని, విద్రోహమని, ఎవరు ఏ పేరు పెట్టినా, ఏ రాజకీయ రంగు పులిమినా దాని వెనుక నిలిచిన ప్రజల పోరాటం, త్యాగాల చరిత్ర మారదని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అంటే నిజాం నిరంకుశ పాలన, దొరల ఫ్యూడల్ దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తిరగబడిన తెలంగాణ రైతుల చరిత్ర అని, ఆకలి, అణచివేతకు ఎదురు నిలిచిన పేదల చరిత్ర అని, భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన కూలీల చరిత్ర అని, దొరల గడీల ముందు తలవంచకుండా ఆత్మగౌరవం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన కమ్యూనిస్టు వీరుల చరిత్ర అని ఆయన అన్నారు. వేలాది మంది ప్రజల త్యాగాలతో నిర్మితమైన ఈ చరిత్రకు మతం రంగు పులిమినా, ప్రజల పాత్రను మరుగున పరిచినా, ఎర్రజెండా నాయకత్వాన్ని చెరిపివేయాలని చూసినా.. నాలుగు వేలమంది కమ్యూనిస్టు అమరుల రక్తంతో రాసిన చరిత్రను మాత్రం చెరిపివేయలేరని అన్నారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ, నేటి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలతో కూడిన హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబు పాలనలోనే కొనసాగిందని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడం చరిత్రలో ఒక కీలక పరిణామమని ఆయన ప్రజలకు వివరించారు. హైదరాబాద్ సంస్థానం విలీనం వెనుక సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రత్యేకమైన మైలురాయి అని ఆయన అన్నారు. ఆ పోరాటంతో సంబంధం లేని రాజకీయ శక్తులు నేడు సెప్టెంబర్ 17కు కొత్త అర్థాలు చెబుతూ, తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆ చరిత్రకు మతరంగులు అద్దుతున్నాయి అని ఆయన గుర్తు చేశారు. నేటి రాజకీయ ప్రచారంలో నిజాం ముస్లిం పాలకుడు, ప్రజలు హిందువులు అనే సరళమైన మత విభజనతో మొత్తం పోరాటాన్ని చిత్రించడానికి ప్రయత్నిస్తున్నారు అని, రజాకార్లకు మద్దతిచ్చిన దొరల్లో హిందువులు కూడా ఉన్నారని, అదే సమయంలో నిజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ముస్లిం ప్రజలు, మేధావులు, రచయితలు, ఉద్యమకారులు కూడా ఉన్నారని ఆయన చరిత్రను ప్రజలకు వివరించాడు. హైదరాబాద్ సంస్థానంలో ప్రజల పక్షాన కలంతో పోరాడిన షోయబుల్లాఖాన్‌ను కాచిగూడ చౌరస్తాలో చేతులు నరికి హింసించి దారుణంగా హత్య చేశారని, షేక్ బందగిని కాల్చిచంపారని, దొరల దౌర్జన్యానికి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కామ్రేడ్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆలం కుందు, కవి, రచయిత, రాజకీయవేత్త మగ్దూం మోహియుద్దీన్ వంటి ముస్లిం నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారని ఆయన వివరించాడు. అందువల్ల తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందువులు ముస్లిం పాలకుడిపై చేసిన పోరాటంగా చూపించడం చారిత్రక సత్యాన్ని వక్రీకరించడమే అని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకురాలు మాచర్ల భారతి, నాయకులు బొంతు రాంబాబు, సీలం సత్యనారాయణ రెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, కట్టా దుర్గారావు, శీలం పకీరమ్మ, ఐలూరి రామిరెడ్డి పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మూడు అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం..

**జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి సమావేశ అజెండాలోని అంశాలను చదివి వినిపించాలని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. అనంతరం మూడు అంశాలపై చర్చించి కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో సద్దుల బతుకమ్మ, చిన్న బతుకమ్మ, పెద్ద బతుకమ్మ వేడుకల నిర్వహణకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేపట్టేందుకు రూ.25 లక్షల పరిపాలనా ఆర్థిక అనుమతి కోరగా, గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి రంగులు వేయడం, పూల అలంకరణ తదితర కార్యక్రమాల కోసం సుమారు రూ.10,000 వ్యయానికి ఆమోదం కోరారు. సానిటేషన్ విభాగం అవసరాల కోసం బ్లీచింగ్ పౌడర్, మలాథియన్ ఆయిల్, గడ్డి మందు కొనుగోలుకు సుమారు రూ.2,85,000 వ్యయానికి ఆమోదం కోరగా ఈ మూడు అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ముందుగా కార్యాలయ సిబ్బంది కొలుగురి సురేష్ జూనియర్ అసిస్టెంట్ ఈనెల పదో తేదీన మరణించిగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఒక నిమిషం కౌన్సిల్ సభ్యులు మౌనం పాటించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకున్ని కార్యాలయ ఆవరణలో నిమ్మజనం గావించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మహ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), మున్సిపల్ కౌన్సిలర్లు, మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, టీపీఎస్ వి. రమేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, ఆర్ఐ ఎ. భాస్కర్, కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత...

## పరారీలో యజమానులుకేసు నమోదు.

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలము పోతిరెడ్డి పల్లి గ్రామ మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా ఇసుకను వీణవంక మీదుగా తరలిస్తుండగా అటు వైపు గస్తీకెళ్లిన బ్లూ కోట్ పోలీస్ దాడి చెయ్యగా ఐదు ట్రాక్టర్ లను శనివారం తెల్లవారు జామున వీణవంక రైతు వేదిక వద్ద పట్టుకోగా, డ్రైవర్లు, యజమానులు పరారయ్యారు. అంతేకాకుండా మిగతా ట్రాక్టరు లు సైతం తప్పించుకొని పోయినట్లు ఎస్సై ఆవుల తిరుపతి



తెలిపారు. పట్టుబడ్డ ఐదు ట్రాక్టర్ యజమానులు లేదా డ్రైవర్ల పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పశువైద్యశాలను కామేపల్లి లోనే కొనసాగించాలి

## రైతులు ఆందోళన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**

కామేపల్లి మండల ప్రభుత్వ పశు వైద్యశాలను మండల కేంద్రం లోనే కొనసాగించాలని శనివారం ఆ వైద్యశాల ఎదుట రైతులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మండలవాసులు ఆందోళన నిర్వహించారు. శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న పశువైద్యశాల భవనం సత్వరమే తొలగించి ప్రభుత్వం నూతన భవనం మంజూరు చేసి నిర్మించి ఇక్కట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ



ఆందోళన నిర్వహించారు. భవనం శిథి లావస్థకు చేరిందని ఈ నేపథ్యంలో వేరే గ్రామానికి వైద్యశాలను తరలించవద్దని కోరారు. నూ తన భవనం మంజూరు అయ్యేంతవరకు వైద్య శాలను ఇక్కడే కొనసాగించాలని, అవసరమైతే అద్దె భవనం తీసుకోవాలని కోరారు. లేని ఎడల ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



రైతులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి హుటా హుటిన ఇక్కడ కి చేరుకొని రైతులు, ప్రజా ప్రతినిధులు, మండలవాసులు, గ్రామస్తులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. యధాతధంగా మండల కేంద్రం లోనే వైద్యశాలను కొనసాగించా లని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్లతో ఫోన్లో మాట్లాడి అట్టి సమస్యను పరిష్కరించారు. ప్రభుత్వ పరంగా నూతన పశువైద్యశాల భవనమును మంజూరు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి భరోసా, అధికారుల హామీలతో రైతులు తమ ఆందోళనను విరమించారు. మండల కేంద్రం లోనే యధాతధంగా వైద్యశాలను కొనసాగించనుండడంతో రైతులు, పశువుల పెంపకం దారులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు వారు గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బుల్లిహరి నాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర్ ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర రామదాసు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, బిజెపి మండల అధ్యక్షులు జర్పల రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు భూక్య శ్రీను నాయక్, సీనియర్ పార్టీ నాయకులు భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య, వార్డు సభ్యులు ఏనూటి శ్రీను, రైతులు బండి శ్రీను, దీవెల నరసింహారావు, తాటిపల్లి నరసింహారావు, కొర్ర రాములు, అజ్మీర కృష్ణ, సూదనపు కోటయ్య, భూక్య సీతారాములు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, దేవేండ్ల రామకృష్ణ, ముక్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్ పై విద్యార్థులకు అవగాహన.

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలము లో పోతిరెడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ పై పోలీసులు అవగాహన కల్పించారు. పోతిరెడ్డి పల్లి విద్యార్థు లు క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆవుల తిరుపతి తో పాటు పోలీసులు స్టేషన్ లో నిర్వహించే వివిధ విధులు, పోలీసుల భాద్యతలు, విధినిర్వహణ విధానాలను, అలాగే పోలీస్ విధుల్లో ఉపయోగించే వివిధ పరికరాలు, సామాగ్రి, సాంకేతిక సాధనాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా సమాజములో జరిగే నేరాల పట్ల అవగాహన కల్పించారు. పోలీసుల శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ లో నిర్వహించే విధులపై వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోలీస్ శాఖ పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, పోలీస్.... ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధా లను బలోపేతం చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

